102208

DEPT. OF INFORMATION & PUBLIC RELATION
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంఖ్య 286 రిజిస్టర్ హెచ్ నెం 45 స్థాపితం 1926

గోలకొండపత్రిక

24-7-1958 గురువారం హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

నూత్న ఇరాక్‌ను గుర్తించ ఇండియా నిర్ణయం

కొత్తఢిల్లీ, జులై 23

నూతన ఇరాక్ రిపబ్లిక్‌ను గుర్తించ భారత ప్రభుత్వం నిశ్చయించుకొన్నది.

భారత ప్రభుత్వం తన నిర్ణయాన్ని నూత్న ఇరాక్ ప్రభుత్వానికి తెలుపగలదు.

సూరత్‌లో కలరా ఉద్ధృతం

సూరత్, జులై 23.

గత మూడు రోజులలోగా సూరత్‌లో కలరా వ్యాధివల్ల 37 గురు మరణించారు. ఈ వ్యాధి ఇక్కడ 158 మందికి సోకినది.

సూరత్ పారిశుద్ధ్య కమిటీ చైర్‌మన్ జయంత్‌లాల్ రేషమ్‌వాలా ఈ విషయాన్ని తెలుపుతూ సూరత్ మున్సిపాలిటీ కలరా వ్యాధి నిరోధానికి తగు చర్యల తీసుకొంటున్నదని 82 వేల మందికి టీకాలు తీయబడినవని తెలిపారు.

టర్కీ ఇరాన్ పాకిస్థాన్‌లమధ్య అధిక సాన్నిహిత్యం

గండక్ ప్రాజెక్టునిర్మాణానికి ఒప్పందం

వచ్చేనెల ఇండియా నేపాల్‌లమధ్య రూపొందగల అవకాశం

పాట్నా, జులై 23

విదేశ పర్యటననుండి నేపాల్ రాజు మహేంద్ర స్వదేశానికి వచ్చేనెల వచ్చినమీదట రు. 40 కోట్ల వ్యయంతో కూడుకొన్న గండక్ ప్రాజెక్టు నిర్మాణానికై ఒప్పందాన్ని ఇండియా నేపాల్‌లు చేసుకొనగలవు.

ఈ ప్రాజెక్టు సాంకేతిక అంశాల చర్చించుటకు ఖాట్మండూకు వెళ్ళిన భారత నిపుణుల బృందం నిన్న పాట్నాకు తిరిగి వచ్చినది. కేంద్రజల విద్యుచ్ఛక్తి కమీషన్ చైర్‌మన్ కన్వర్‌సేన్ ఖాట్మండూలో జరిగిన సంప్రదింపులపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉభయ ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టుపై ఒప్పందం కుదుర్చుకోవడానికి తగు ఏర్పాట్లు చేసుకొనబడినవి.

నేపాల్ ఇంజనీర్లకమిటి వచ్చేరెండు వారాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని దర్శింపగలవు. కోసి ప్రాజెక్టు ఛీఫ్ అడ్మినిస్ట్రేటర్ టి. పి. సింగ్ భారతీయ నిపుణుల బృందంతో ఖాట్మండూ వెళ్ళారు.

భూసంస్కరణ బిల్లుకు వ్యతిరేకత

నెల్లూరుజిల్లా వ్యవసాయదారుల సంఘ అభిప్రాయం

నెల్లూరు, జులై 23

భూసంస్కరణల బిల్లును ప్రస్తుతానికి వాయిదావేసి గ్రామీణ ప్రజా సమస్యలపట్ల ప్రభుత్వం లోపరహితమైన విధానాల రూపొందించాలని నెల్లూరుజిల్లా వ్యవసాయదారులసభ కోరినది.

అఖిలభారత వ్యవసాయదారుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభ రాష్ట్రప్రభుత్వ విధానాల పరిశీలించినది. ఈ బిల్లును వ్యతిరేకించినది. ఆహారధాన్యాల ఎగుమతులకు జోనల్ సిస్టమ్ ప్రోత్సాహకరంగా లేదని ఆంధ్ర బియ్యానికి తగుధరలు లభించడం లేదని అభిప్రాయపడినది.

లెబనాన్ అధ్యక్షుని ఎన్నిక

ఈ నెల 31వ తేదీన

బీరుట్, జులై 23

జులై 31వ తేదీన నూతన అధ్యక్షుని ఎన్నుకొనుటకు లెబనాన్ పార్లమెంటు సమావేశం కాగలదని నేడు అధికారికంగా ప్రకటింపబడినది. ఈ అధ్యక్ష ఎన్నికలను ప్రతిపక్ష సభ్యులు బహిష్కరించారు.

సామర్లకోట మునిసిపల్ కమిటి

కమ్యూనిస్టుల విజయం

విజయవాడ, జులై 23

సామర్లకోట మునిసిపల్ కమిటికి గల ఇరువది స్థానాలలో కమ్యూనిస్టులు 13 స్థానాల గెల్చుకున్నారు. మిగతా ఏడుస్థానాల కాంగ్రెసు బలపరచిన అభ్యర్థులు గెల్చుకున్నారు.

మధ్యప్రాచ్యంలో బ్రిటన్ అమెరికాలకు తామేదిక్కని హెచ్చరిక

ప్రాక్పశ్చిమ సాంస్కృతిక విలువల పెంపుదల

కరాచీ, జులై 23

పశ్చిమరాజ్యాలమధ్య ప్రాచ్య విధానాలలో ఎట్టి మార్పులు వచ్చినా బాగ్దాద్ ఒప్పందపు ముస్లిం సభ్యత్వ దేశాలుగా పాకిస్థాన్, టర్కీ, ఇరాన్‌లు పరస్పరం సహకరించుకొని సన్నిహితత్వాన్ని ప్రదర్శింప నిర్ణయించుకొన్నాయి.

లండన్‌లోత్వరలో బాగ్దాద్ కూటమి రాజ్యాలసమావేశం జరుగబోతున్నది. మధ్యప్రాచ్యంలో పశ్చిమ రాజ్యాలు తమకుగల ఉన్నశాస్త్రపలుకుబడిని నిలుపుకొనదలుస్తే ఈ ముస్లిం రాజ్యాలే దిక్కని గ్రహించాలని ఈ మూడు బ్రిటన్, యునైటెడ్ స్టేట్సులకు లండన్ సమావేశంలో పాఠ్యరికను చేయగలవట. తమకు పశ్చిమ రాజ్యాల సహాయం ముఖ్యమని, ఈ సహాయం లభించినా లభించకపోయినా తాము ఒక ప్రాంతీయ కూటమిగా వ్యవహరించ నిర్ణయించుకొన్నట్లు ఇవి అమెరికా, బ్రిటన్‌లకు తెలుపదలుస్తున్నవి. ఇప్పుడు బాగ్దాద్ కూటమిలో ఇరాక్ ఉండబోదు కావున ఈ రక్షణ ఒప్పందాన్ని బుట్టదాఖల్ చేసి కొత్త ఒప్పందాన్ని రూపొందించుకొనవలెనని ఈ ముస్లిం రాజ్యాలు సూచించగలవు. నూతన ఇరాక్ ప్రభుత్వం తేస్తున్న స్నేహ హస్తాలాన ఈ ముస్లిం రాజ్యాలు విశ్వసించడంలేదు.

సూర్యాపేట విద్యార్థులపై అక్రమచర్య

విద్యార్థి సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

నల్లగొండ, జులై 23

నల్లగొండజిల్లా విద్యార్థి సంఘ కార్యదర్శి టి. దామోదర్ రెడ్డి, సూర్యాపేట విద్యార్థులను అక్రమంగా డిబార్ చేసినందుకు తమ తీవ్ర అసంతృప్తిని వెల్లడిస్తూ ప్రకటన కావిస్తున్నారు.

గత ఏప్రిల్ నెలలో సూర్యాపేట విద్యార్థులు హెడ్మాస్టరు ప్రవర్తనకు నిరసనగా సమ్మె చేయగా స్థానిక మునిసిపల్ చైర్‌మన్, తహసీలుదారు యింకా తదితర బాధ్యతగల ప్రముఖులు జోక్యం కలిగించుకొని వివాద పరిష్కారము కావించారు కాని హెడ్మాస్టరు ప్రతికార భావంతో పంపిన వ్యతిరేక రిపోర్టులను పురస్కరించుకొని సరియైన విచారణ కావించకుండా సంజాయిషీ నోటీసులు జారీ చేయించి డిబార్ చేయడం శోచనీయం.

కావున తక్షణమే యీవిషయంలో ప్రభుత్వంవారు జోక్యం కలిగించుకొని న్యాయం ప్రసాదిస్తారని ఆశిస్తున్నాను.

నూత్నఇరాక్ ప్రభుత్వ స్నేహవిధానం

ఇతరదేశాలతో వాణిజ్యసంబంధాలు పెంపొందించు కొనబడగలవని వివరణ

బగ్దాద్, జులై 23

నూత్న ఇరాక్ రిపబ్లిక్‌ను ప్రజలు ఎట్టి త్యాగాలకైన ఓర్చి పరిరక్షించుకొనగలరని, ఇరాక్ ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రి సిద్దిక్ షన్‌షాల్ ప్రకటించారు.

ఇరాక్‌లోనూనె పరిశ్రమ అభివృద్ధి పరచబడగలదని బ్రిటన్‌తో ఇరాక్ పూర్వంవలెనే స్నేహసంబంధాల పరిపోషించుకొనగలదని గూడా హామీ ఇవ్వబడినది.

ఇరాక్ ప్రజలు ఎట్టిత్యాగాలకైనా సిద్ధమే తమరిపబ్లిక్‌నురక్షించుకొనగలరని ఇరాక్ గైడెన్స్ మంత్రి సిద్దిక్ షన్‌షాల్ ప్రకటించారు.

ఇరాక్ విప్లవం పూర్తిగా ప్రజలచే బలపరచ బడినదని, పూర్వ ప్రభుత్వం రాజవంశంతో పాటు అవినీతికరంగా ఉండెనని ఈతను సూచించాడు. జులై 14 వ తేదీన తమ ప్రభుత్వం చేసిన విదేశాంగవిధాన ప్రకటనకు కట్టుబడి ఉండగలదన్నాడు.

తమ ప్రభుత్వం ఇరాక్ నూనెసంపదను అభివృద్ధి పరచుటకు విదేశాలతో వాణిజ్యసంబంధాల అధికం చేసుకొనుటకు పూనుకొనగలదని తమ అంతరంగిక వ్యవహారాలలో ఏవిదేశీ ప్రభుత్వం జోక్యం కలిగించుకొనడాన్ని ఇరాకీ ప్రభుత్వం సహించదని షన్‌షాల్ వివరించారు.

నూనె ఉత్పత్తి పెరుగుదల

ఇరాక్ రిపబ్లిక్ అధికారులు ఇరాకీ పెట్రోలియం కంపెనీ నూనె గనుల పక్రమ నిర్వహణకు అవసర పరిస్థితుల కల్పించుచున్నారని ఈకంపెనీ జనరల్ మేనేజర్ నేడు ఒక ప్రకటన చేశారు.

ఇరాక్ ఉత్తర గనులలో ఇప్పుడు ఏటా 255 లక్షల టన్నుల నూనె ఉత్పత్తి అవుచున్నది. ఈగనులలో అదనపు యంత్ర సామగ్రిని నెలకొల్పడం వల్ల ఈఉత్పత్తి ఏటా ఇంకొక 250 లక్షల టన్నులకు పెరిగేట్టు ఉన్నది.

బ్రిటన్‌కు ఇరాక్ ప్రభుత్వ హామీ

లండన్, జులై 23: ఇరాక్‌నూత్న ప్రభుత్వం బ్రిటన్‌తో స్నేహంగా మిత్ర రాజ్యంగాను వ్యవహరించదలుస్తున్నదని ఇరాక్‌లోని బ్రిటన్ రాయబారి సర్ మైకెల్ రైట్‌కు తెలిపినటుల తెలుపబడుచున్నది.

ఇరాక్ నూత్న ప్రభుత్వం బ్రిటన్‌తో యథాపూర్వంగానే స్నేహ సంబంధాల కొనసాగింపగలదని హామీ ఇచ్చినది ఈతనికి.

బగ్దాద్ లండన్‌ల మధ్య పౌర విమానాలు ఇక తమ సర్వీసును ప్రారంభించగలవు. ఇరాక్‌నుండి వెళ్ళిపోదలుస్తున్న బ్రిటిష్ పౌరుల ఈ విమానాలు తీసుకొనిరాగలవు. రెండు విస్ కౌంట్ ఎయిర్‌క్రాఫ్టులు నేడు బగ్దాద్‌కు వెళ్ళినవి. ఇరాక్‌లో చాదాపు 56 వందలమంది బ్రిటిషు పౌరులున్నారు.

అరబిక్, పర్షియన్, సంస్కృత విద్వాంసులకు సన్మానం

ఆగస్టు 16 వ తేదీన రాష్ట్రపతిచే యోగ్యతాపత్రాల బహూకరణ

న్యూఢిల్లీ, జులై 23

భారత దేశపు సుప్రసిద్ధ అరబిక్, పర్షియన్, సంస్కృత విద్వాంసులకు రాష్ట్రపతి ఏచేటా స్వాతంత్ర్య దినోత్సవం నాడు యోగ్యతాపత్రాలనూ, నగదు బహుమతులనూ ఇచ్చి సమ్మానిస్తారు.

ఈ పథకం యీ ఏడాదే కొత్తగా అమలులోకి వస్తోంది. అరబిక్, పర్షియన్, సంస్కృత భాషలలో పాండిత్యం సంపాదించిన వారిని ప్రోత్సహించడమే యీ పథకం ఉద్దేశం.

అలా సమ్మానితులైనవారికి స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఒక యోగ్యతాపత్రమూ (హిందీలో), దుశ్శాలువలూ బహూకరించ బడుతాయి. ఆ జన్మాంతం వారికి సాలీనా 1500 రూపాయల సొమ్ము ముట్టచెప్ప బడుతుంది.

బహుమతి గ్రహీతలను గురించి రాష్ట్ర ప్రభుత్వాలు దేశీయాంగ మంత్రిత్వ శాఖకు సిఫార్సులు చేస్తాయి. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శుల సంఘం ఆ సిఫార్సులను పరిశీలించి, ప్రధాని దేశీయాంగ మంత్రి, విద్యా మంత్రి లతో కూడిన ఉన్నత సంఘానికి తుది నిర్ణయం నిమిత్తం ఆ సిఫార్సులను పంపుతాయి. ఆ పిమ్మట ఆ సంఘము తన నిర్ణయాలను రాష్ట్రపతికి సమర్పిస్తుంది.

కారైకాల్ మేయర్‌గా కాంగ్రెసుఅభ్యర్థి ఎన్నిక

కారైకాల్, జులై 23

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఎం. గురుస్వామి పిళ్ళై నేడు కారైకాల్ మేయర్‌గా ఎన్నుకోబడినారు. ఆయనకు 12 ఓట్లు రాగా ఆయనతో పోటీ చేసిన మహ్మద్ ఇబ్రాహింకు ఒకే ఒక ఓటు వచ్చింది. కౌన్సిలర్లు 14 గురూ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఒక ఓటు చెల్లలేదు.

దుర్నీతచర్యలకు ఒడిగట్టిన విద్యార్థుల పరీక్షాఫలితాల రద్దు

హైదరాబాద్, జులై 23

ప్రభుత్వ పరీక్షల కమీషనర్ దిగువ ప్రకటన చేశారు:

1958 మార్చి, ఏప్రియల్‌లలో జరిగిన హెచ్. యస్. సి. పరీక్షకు హాజరైన విద్యార్థులలో పరీక్షా ఫలితాలు లోగడ నిలుపుచేయబడిన దిగువవిద్యార్థుల ఫలితాలు రద్దు చేయబడినవి. దుర్నీతచర్యలకు ఒడిగట్టినందున వారి ఫలితాలు యీ విధంగా రద్దు చేయుట జరిగింది. 1958 అక్టోబరులో జరిగే హెచ్.యస్.సి. పరీక్షకు హాజరగుటకు వీలులేకుండా వారు డిబార్ చేయబడినారు.

రోల్ నెంబరు 3047 ఆర్. లక్ష్మీనరసింగరావు, రోల్. నెం. 3048 డి. జాన్ వెస్లీ, రోల్ నెంబరు 8450 బలవంత్‌సింగ్, రోల్ నెంబరు 8451 మీర్ ఘాజీఅలీ, రోల్ నెంబరు 8452 నయ్యద్ గులాంఅహ్మద్, రోల్ నెం. 13929 మహమ్మద్ ఖుర్షిద్‌అహ్మద్.

జనగామ ఆంధ్రభాషాభివర్ధిని ఉన్నత పాఠశాల, సూర్యాపేట ప్రభుత్వోన్నత పాఠశాలలకు చెందిన దిగువ విద్యార్థుల ఫలితాలుకూడా రద్దుచేయబడినవి. వారు 1958 అక్టోబరు, 1959 మార్చి అక్టోబరులలో జరిగే హెచ్. యస్. సి. పరీక్షలకు హాజరుకాకుండా డిబార్ చేయబడినారు. పాఠశాలలో విద్యాభ్యాస సమయంలో దుష్ప్రవర్తన కలిగియున్నందుననూ, క్రమ శిక్షణ రహిత చర్యలలో పాల్గొన్నందువలనూ యీ విధంగా చేయబడింది.

ఆంధ్రభాషాభివర్ధిని ఉన్నత పాఠశాల, జనగామ.

రోల్ నెంబరు 1968 వి. జనార్ధన రెడ్డి, రోల్ నెం. 1970 యస్. శ్రీనివాసరెడ్డి, రోల్ నెం. 1995 వి.విద్యాసాగర్ రెడ్డి.

ప్రభుత్వోన్నత పాఠశాల సూర్యాపేట.

రోల్ నెంబరు 4601 సి-హెచ్ కృష్ణారెడ్డి, రోల్ నెం. 4639 పి. సోమిరెడ్డి, రోల్ నెం. 4647 యం. ముత్తయ్య, రోల్ నెం. 4749 కె. కృష్ణా.

సూర్యాపేట ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన యస్. జానకిరాములు అనే విద్యార్థి ఫలితంకూడా పై కారణాలవల్లనే లోగడ నిలుపుచేయబడింది. కాని అతనిపై ఆరోపణలు ఋజువు కానందున ఫలితం ప్రకటించడమైనది. ఆ విద్యార్థి పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేదు.

ఉభయ కార్పొరేషన్లవిలీనీకరణకు ఇప్పటికీ వ్యతిరేకమే

విలేఖరుల గోష్ఠిలో సికింద్రాబాద్ మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావు వివరణ

(మాస్టాఫ్ విలేఖరి) సికింద్రాబాద్, జులై 23

సికింద్రాబాద్ మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావు నేటి మధ్యాహ్నం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ముచ్చటిస్తూ ఉభయ కార్పొరేషన్ల విలీనీకరణకు యిప్పటికీ సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వ్యతిరేకంగా ఉందన్నారు. బొంబాయి లాటి పెద్ద కార్పొరేషన్లలో మేయర్లు ప్రజా సమస్యల్ని పరిశీలించడానికి వివిధ ప్రాంతాలలో పర్యటించడం సాధ్యపడదనీ, చిన్న కార్పొరేషన్లలో ఆ వీలుంటుందనీ ఆయనన్నారు.

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కంటె చాలా చిన్నది కావడం వలన యిక్కడ రోడ్లు యితర సౌకర్యాలు హైదరాబాద్‌లో కంటె ఎక్కువగా ఉన్నట్లు మేయర్ వివరించారు. ఇటీవల నగరానికి వచ్చిన యిద్దరు ఐరోపావారు సికింద్రాబాద్ చాల శుభ్రంగా, అందంగా ఉన్నట్లు అభినందించారని కూడ ఆయన వెల్లడిచేశారు.

ప్రత్యేక కార్పొరేషన్‌గా ఉంచడానికి చాల వ్యయం అవుతున్నది కదా దాన్ని నివారించడం వాంఛనీయంకాదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా సికింద్రాబాద్ కార్పొరేషన్ ప్రాంతం చాల తక్కువగా నున్నా ఆదాయం చాల ఎక్కువగా ఉన్నదనీ, ఆ దృష్ట్యా యీ వ్యయం అంత చెప్పుకోదగది కాదనీ శ్రీ విశ్వనాథరావు అన్నారు.

'గ్రేటర్ హైదరాబాద్'గా ఉభయ నగరాలకూ ఒకే కార్పొరేషన్‌ను నెలకొల్పడంవలన అది చాల పెద్దదిగా ఉంటుందనీ, అందు ప్రజా ప్రయోజనాలకు విఘాతం కల్గుతుందనీ మేయర్ అన్నారు. విలీనీకరణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కార్పొరేషన్ ఆమోదించిన తీర్మానంలో మార్పేమీ లేదన్నారు.

గాంధీ వైద్య కళాశాలను సికింద్రాబాద్‌కు తరలించడంవలన సికింద్రాబాద్ ప్రాముఖ్యం పెరుగుతుందని ఆయనన్నారు. కె. ఇ. ఎం. ఆసుపత్రి సూపరింటెండెంట్ కోరికపై సికింద్రాబాద్ కార్పొరేషన్ ఆ వైద్య కళాశాలకు భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని విరాళంగా యిచ్చింది.

నగరంలో స్టేడియంను నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నదని మెయర్ వెల్లడించారు. రు. 8 లక్షల ఖర్చుతో సర్దార్ వల్లభాయి పటేల్ రోడ్డులో కార్పొరేషన్‌కు ఆఫీసు భవనం నిర్మించ బడుతుందన్నారు.

రిజాల ప్రవేశం సమస్య

సికింద్రాబాద్‌లో రిజాలను ప్రవేశింప నివ్వడానికి కూడ కార్పొరేషన్ వ్యతిరేకంగా ఉన్నదని మేయర్ అన్నారు. నియమాల ప్రకారం రిజాలను ప్రవేశించ నివ్వడానికిగాని, నిషేధించడానికిగాని కార్పొరేషన్‌కు అధికార మున్నదని మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎం. ధర్మరాజ్ మధూర్ అన్నారు. అయితే వాహనాలతో పాటు రిజాలను రిజిస్టరు చేసే అధికారం పోలీసు శాఖకు మారినందున యిక ఎట్టి చర్యనైనా తీసుకొనగలది పోలీసు శాఖ మాత్రమేనని ఆయన న్నారు. స్టేషన్ రోడ్డులాటి జనసంచారం ఎక్కువగా ఉండేరోడ్లలోగాక కొన్ని యితర రోడ్లలో రిజాల ప్రవేశానికి అనుమతించ బడవచ్చునని ఆయన సూచించారు.

ఆదాయ వ్యయాలు

కార్పొరేషన్ గత సంవత్సరం చేసిన కృషిని వివరిస్తూ మేయర్ శ్రీ విశ్వనాథరావు యిలా పేర్కొన్నారు:

"1958 మార్చి 31 కి అంతమైన సంవత్సరానికి కార్పొరేషన్ ఆదాయం రు. 25,13,778 అస్తిపన్ను, నీటి పన్ను, డ్రైయినేజి థియేటర్ పన్నుల ద్వారానే రు. 14,10,000 వరకూ ఆదాయం వచ్చింది, ఆస్థాయి పన్నును సమష్టిగా వసూలు చేయడములో మా వాటా రు. 2,68,776 వరకూ వచ్చింది. అయితే హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ తయారుచేసిన ఆస్థాయి పన్నుల షెడ్యూలును పునః పరిశీలించాలని మేము కోరుతున్నాము, అయితే పన్నుల రేట్లను తగ్గించాలనుకోవడం లేదు. అయినా ఈ విషయమై వ్యాపార వర్గంవారి అభ్యర్థనల్ని కార్పొరేషన్ పరిశీలిస్తుంది.

[నాలుగవ పేజి చూడుడు]

ప్రాక్పశ్చిమ సాంస్కృతిక విలువల పెంపుదల

ప్రపంచ వైజ్ఞానిక సంస్థ కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 23

ప్రపంచ వైజ్ఞానిక సంస్థయొక్క ప్రాక్పశ్చిమ సాంస్కృతిక విలువల పెంపుదల పథకానికి సంబంధించిన జాతీయ సలహా సంఘం ఈ కార్యక్రమాన్ని తీవ్రతరంగా అమలు జరపడానికి కొన్ని సూచనలను చేసింది. పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తారాచంద్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సంఘం యీక్రింది సిఫార్సులను చేసింది. "ఈ కార్యక్రమ నిర్వహణకు 1959-60వ సంవత్సరం బడ్జెటులో కేటాయించిన మొత్తం సరిపడినంతగా లేనందున దానిని ఎక్కువ చేయాలి. బోధనా పరికరాల వుత్పత్తి విషయంలో ప్రపంచ వ్యాప్తంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించి దానిని అమలు జరపాలి. పాఠశాలలలో బోధనా విషయాలు, విశ్వవిద్యాలయాల పాత్ర, ప్రాక్పశ్చిమ సామరస్యాన్ని పెంపొందించడానికి చిత్రమైత్రిని నెలకొల్పాలి. భారతసాహిత్యంలోని ఉత్కృష్ట గ్రంథాలను విదేశ భాషలలోకి అనువదించే కార్యక్రమం తీవ్రంగా కొనసాగాలి. భారత దేశం ఈ కార్యకలాపాలలో పాల్గొనడానికి గల అవకాశాలను యీ సమావేశం పరిశీలించింది ప్రతి విశ్వవిద్యాలయ కేంద్రంలోను వివిధ రంగాలకు చెందిన విద్యావేత్తలుగల చిన్న బృందాలను నెలకొల్పాలనీ, ఈ కార్యక్రమం ప్రయోజనాలను తెలియ చేయడానికి ప్రతి విశ్వవిద్యాలయం గోష్ఠులు ఏర్పాటు చేయాలనీ, పత్రికలు, ఫిల్ములు, రేడియో సౌకర్యాలను యీ కార్యక్రమం నిర్వహణకు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించబడింది. ఈ విషయాలను సవివరంగా పరిశీలించి ప్రతిపాదనలను తయారు చేయాలని శ్రీ ఆర్. కె. రామధ్యానిని కోరారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో యీ క్రింది వారున్నారు: ప్రొఫెసరు మహమ్మద్ ముజీబ్, శ్రీ టి. యం. వ్యాన్, ప్రొ॥ రుస్తుం మసానీ, శ్రీ పి. వి. రాజమన్నార్, శ్రీ ఆర్. కె. రామధ్యాని, శ్రీ పి. యస్. కిర్పాల్, శ్రీ కె. ఆర్. కృపలానీ, శ్రీమతి రుక్మిణీదేవి, శ్రీ సి.వి. జోషి డాక్టర్ యస్. యస్. జునాంకర్, శ్రీ కె. జి. సయిదీన్, డాక్టర్ ఎ. యం. డి. రోజారియో, శ్రీ గోవర్ధన్ డాక్టర్ యస్-యం-యస్ చారి.

చిట్టెలుకల బెడద

వాటి నిర్మూలనకు మునిసిపాలిటీచే ఒకోదానికి 6 నయాపైసల ఖర్చు

సూరత్, జులై 23

సూరత్ మునిసిపాలిటీ చిట్టెలుకల్ని నిర్మూలించడానికి ఒకో చిట్టెలుకకు రెండు నయాపైసల్ని యిచ్చే ఉద్యమాన్ని ప్రారంభించినది.

ఈ ఉద్యమంక్రింద మునిసిపాలిటీ ప్రజలనుండి 40,000 చిట్టెలుకల్ని సంపాదించినది. వాటిని చంపడానికి సుమారు రు. 2,800 ఖర్చయింది. మొత్తం చిట్టెలుకకు 6 నయాపైసలయింది.

కౌన్సిలర్ శ్రీ నరబెరం గాంధీ నేడు మునిసిపాలిటీ సమావేశంలో ప్రసంగిస్తూ నగరంలోని చిట్టెలుకల సంఖ్య మనుష్యుల జనాభాకంటె ఎక్కువగా ఉన్నదన్నారు.

యు.పి.లో ఆకలి ప్రదర్శనలు

వాయిదాతీర్మాన ప్రతిపాదనకు అనుమతి నిరాకరణ

లక్నో, జులై 23

బాని జిల్లా నాగుర్తు తహసీల్‌ను చుట్టుముట్టి దాదాపు నూర్గురు జనసంఘ కార్యకర్తలు ఆకలి ప్రదర్శనల జరిపారని "మాకు అన్నమైనా పెట్టండి లేదా జైలుకుపంపండి" అనినినాదాలు చేశారని యు. పి. హోం మంత్రి కమలాపతి త్రిపాఠి నేడురాష్ట్రశాసన సభలో ప్రకటించారు. వీరిప్రదర్శనల వల్ల తహసీల్ సాధారణ కార్యకలాపాలకు అవరోధం కలిగినదని 144 వ సెక్షన్ అమలుపరచబడి ఈసందర్భంగా 19 మంది అరెస్టు చేయబడినారని త్రిపాఠి సూచించారు. ప్రదర్శకులపై ఎట్టిలాఠిఛార్జి జరుపబడటం కానిఎవరూ గాయపడటం కాని జరుగలేదు.

జనసంఘ నాయకుడు వేదవేంద్ర దత్త దూబే ఈ అంశంపై వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించుటకు ఉద్దేశింపదలవగా హోంమంత్రి ఈప్రకటన చేశారు. స్పీకర్ ఈతీర్మాన ప్రతిపాదనకు అనుమతి ఇవ్వలేదు. ఈ అంశం గవర్నర్ ప్రసంగంపై జరుపు చర్చలో లేవచ్చునన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రొబేషన్

ఆఫీసర్ల ప్రథమ మహాసభ జులై 25 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సెక్రటేరియట్‌లోని కమిటీహాలులోజరుగుతుంది. న్యాయశాఖామంత్రి శ్రీగ్రంథి వెంకటరెడ్డి నాయుడు అధ్యక్షతవహిస్తారు. ఇంతవరకూ జరిగిన కృషి సమీక్షించబడి నిత్య సమస్యల పరిష్కార మార్గాలు పరిశీలించబడుతాయి.

శ్రీ జి. వి. కృపానిధి

బెంగుళూరు, జులై 23

"హిందూస్థాన్ టైమ్స్" (ఢిల్లీ ఆంగ్ల దినపత్రిక) మాజీ సంయుక్త సంపాదకుడు శ్రీ జి. వి. కృపానిధి శ్రీ బోతన్ జోసఫ్ స్థానే "దక్కన్ హెరాల్డు" పత్రిక సంపాదకుడుగా పదవి స్వీకారం చేశారు.

గ్రామీణ యువకుల సంక్షేమం

డాక్టర్ దేశముఖ్ ప్రసంగం

న్యూఢిల్లీ, జులై 23

ఎక్కువ యంత్ర సామగ్రి అవసరం లేని చౌకరకం ప్రాజెక్టుల ద్వారా గ్రామీణ యువజన సంక్షేమాన్ని అభివృద్ధి చేయడానికి కృషి జరగాలని కేంద్ర సహకార మంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ యిక్కడ అన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వికాస కార్యక్రమ శిక్షణ కేంద్రాలకు తాలూకు 50 మంది బోధకులు పునశ్చరణ తరగతుల నిమిత్తం ఢిల్లీకి వచ్చారు. వారి సమావేశంలో ప్రసంగిస్తూ డాక్టరు దేశముఖు పైవిధంగా అన్నారు.

గ్రామీణ యువకులలో మాతృభూమిపట్ల ప్రేమానురాగాలను పెంపొందించాలనీ వారు గ్రామాలలోనే స్థిరపడిపోయి తాము నూతనంగా ఆర్జించిన విజ్ఞానాన్ని వ్యవసాయాభివృద్ధికి నివియోగించేటట్లు చూడాలనీ అన్నారు.

బోధకులు ఆత్మావలంబన శక్తినీ స్వయం సహాయాన్నీ అలవరుచుకోవాలనీ, గ్రామ సేవకులలోకూడా అదే దృక్పథాన్ని వారు అలవడజేయాలనీ, అన్నారు. తన స్వంత తెలివి తేటలు స్వయం శక్తిపై ఆధారపడి కృషిచేసే వ్యక్తి అన్ని విధాల ఆటంకాలను అధిగమించ గలడని అన్నారు.

సమాజ వికాస మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ బి. ముఖర్జీ ప్రసంగిస్తూ, ఇండియాలో సమాజ వికాస కార్యక్రమ పురోగతిని సమీక్షించారు.

బొగ్గు గనుల అభివృద్ధికి కేంద్ర ఋణ లాభం

సమాలోచనలకై శుక్రవారంనాడు కేంద్ర గనుల మంత్రి రాక

హైదరాబాద్, జులై 23

సింగరేణి కాలరీల విస్తరణ నిమిత్తం కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయం కావించడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఇంకా ఎంత మొత్తం కేంద్రంనుండి సాయంగా లభిస్తుందో వెల్లడికాలేదు. ఈ సాయం ఋణరూపంలో అందుతుంది.

రెండో పంచవర్ష ప్రణాళికాంతానికి ఏటా మూడు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి టార్గెట్‌ను సాధించేందుకై కావలసిన అభివృద్ధిని జరిపే నిమిత్తం నాల్గుకోట్ల రూపాయలు సహాయం చేయాల్సిందిగా కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరి ఉంది.

బొగ్గు ఉత్పత్తిని అభివృద్ధిచేసే విషయం రాష్ట్ర ప్రభుత్వాధికారులతో ఆలోచించేందుకు కేంద్ర ప్రభుత్వ ఉక్కు వంటచెరకు గనులశాఖలమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ శుక్రవారంనాడు హైదరాబాద్ వస్తున్నారు.

రాష్ట్ర ప్లానింగ్‌మంత్రి శ్రీ వి.వి. రాజుతోపాటు ఆయన జులై 26న కొత్తగూడెం బొగ్గుగనుల్ని సందర్శిస్తారు. వారివెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి. పాయ్‌కూడా ఉంటారు.

[యు-పి-ఐ]

హిందీని యితరులపై బలవంతంగా రుద్దడం జరగదని హామీయివ్వాలి

అఖిలభారత రాష్ట్ర భాషా ప్రచార సమ్మేళన సంస్థ రవ సమావేశంలో డాక్టర్ మాలి ప్రసంగం

భోపాలు, జులై 22

హిందీ ప్రచారానికికృషిచేసే వివిధ సంస్థలు తమలో తాము అసూయలు పెంచుకుని అంతః కలహాలతో కాలక్షేపం చేయడంవల్ల హిందీ ప్రచారానికి తీవ్రమైన అవరోధ మేర్పడుతోందని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీ మాలి ఇటీవల ఇక్కడ అఖిలభారత రాష్ట్ర భాషా ప్రచార సమ్మేళనం 8 వ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ అన్నారు. హిందీ ప్రచారానికి కృషి చేయగోరేవారు ఇటువంటి కలహాలకు అతీతులు కావాలని ఆయన సలహా యిచ్చారు.

హిందీ వాదులకు హిందూస్థానీ వాదులకు మధ్య ఏర్పడిన వివాదం యింకా కొనసాగుతూనే ఉందనీ, రాజ్యాంగాన్ని ఆమోదించిన వెంటనే ఈ వివాదం అంతమై పోవలసిందనీ, ఏ విధమైన హిందీని మన జాతీయ భాషగా స్వీకరించాలి అనేది రాజ్యాంగంలో స్పష్టంగా నిర్దేశింపబడిందనీ ఈ విషయమై తగాదాలు లేవదీయడం వ్యర్థమనీ, ఆయన నొక్కి చెప్పారు.

హిందీ ప్రచారంకోసంకృషిచేస్తున్న వివిధసంస్థలు తాము స్వీయప్రాంతాలలో పనిచేయాలి అనేవిషయమై పరస్పరం ఒకఅంగీకారానికిరావాలనీ ఇట్లా నిర్ణయానికి వచ్చినట్లయితే హిందీ ఒక ప్రచార కార్యక్రమం నిరాఘాటంగా సాగగలదనీ అన్నారు.

హిందీ రచయితలలో అనేకమంది తమ శక్తి సామర్థ్యాలను హిందీభాషా సేవకు కాక యితర కార్యక్రమాలకు వినియోగిస్తున్నారనీ, ఈ పరిస్థితిని వెంటనే చక్కదిద్దడం మన విధి అనీ, అన్నారు. హిందీని ఒత్తిడి ద్వారా నిర్బంధంద్వారాప్రచారంలోకి తేవడం సాధ్యం గాదనీ అందుకు ప్రేమానురాగాలే మార్గమనీ, సలహా యిచ్చారు.

హిందీభాషావాదులుఇతరభాషలపట్ల ఔదార్యం ప్రదర్శించాలనీ, తమవైఖరిలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దుకోవాలనీ, సూచించారు. హిందీభాషే తరుల చిక్కులను, భయాలను సానుభూతితో పరిశీలించి వాటిని తొలగించడానికి ప్రయత్నించాలనీ యితర భాషల వారిపై హిందీని బలవంతంగా రుద్దడం జరగదనీ, దానిని వారు హృదయ పూర్వకంగా స్వీకరించినప్పుడే అది వారి భాష అవుతుందని వారికి నచ్చచెప్పాలనీ, ఆయనవ్యక్తం చేశారు.

అన్ని భాషలూ వృద్ధి చెందేట్టు చూడడం మనవిధి అనీ, అన్ని భాషలకు పరస్పరం అనుబంధం ఉన్నకారణంచేత యితర భాషలు అభివృద్ధి చెందితే, హిందీకూడా అభివృద్ధి చెందగలదనీ అన్నారు.

జులై 25న బొంబాయి కార్మికుల సమ్మె

శ్రీ ఎస్. ఎం. జోషి ప్రకటన

బొంబాయి, జులై 23

అఖిల క్రేడ్ యూనియన్ చర్యా సమితివారు జులై 25న నిర్వహించనున్న సమ్మెలో వస్త్రపు మిల్లులు, ఇంజనీరింగ్ ట్రాన్స్‌పోర్టు పరిశ్రమలకు చెందిన నగర కార్మికులంతా చేరగలరని తెలుస్తున్నది.

చర్యాసమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి యీ విషయాన్ని నేడు విలేఖరులకు వెల్లడిస్తూ యీ సమ్మెను కార్మికులు ఉత్సాహంతో ఆహ్వానిస్తున్నారన్నారు.

ప్రీమియర్ ఆటోమొబైల్స్ వర్కర్ల డిమాండుకు తమ బలాన్ని ప్రకటించడానికే కాకుండా ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని నిరసించడానికి కూడా జులై 25న బొంబాయి కార్మికులు సమ్మె చేస్తున్నారని ఆయనఅన్నారు. సైనికుల్ సమావేశం నిర్ణయాలు గంగలో కలుపబడ్డాయని ఆయన విమర్శించారు.

.....

ఇన్స్యూర్డు ఎయిర్ పార్సిల్ సర్వీసు

న్యూఢిల్లీ, జులై 23

ఇన్స్యూరు చేయబడిన విమాన బంగీల సర్వీసు ఆగస్టు 1టవ తేదీనుంచి భారతదేశం 15 దేశాలకు ఏర్పాటు చేసుకుంటున్నది. ఇప్పటివరకూ పాకిస్తాన్, జాంజిబార్‌లకు మాత్రం భారతదేశంనుంచి యీ సర్వీసు వున్నది. ఈ 15 దేశాలు:- ఏడెన్, ఆస్ట్రేలియా, బెల్జియం, బర్మా, బ్రిటిషు తూర్పు ఆఫ్రికా, సింహళం, కెనడా, డెన్మార్కు, ఫ్రాన్సు, జర్మనీ, హాంకాంగ్, జపాను, స్విట్జర్లాండు, స్వీడెను, బ్రిటను.

విళంబి సం॥ అధికశ్రావణ శు॥ అష్టమి ఉ. 6-47 ఉపరి నవమి.
తె. 4-52 స్వాతి. సా. 6-8
రా. వ. 11-29 మొ: 1-1 వరకు.
(శాలివాహన శకము: 2-5-1880)
1958 జూలై 24 గురువారము.

ఇందరెందుకు

భూదాన గ్రామదాన ఉద్యమములో కార్యకర్తలసంఖ్య నన్ను బాధించదు. ఇప్పుడు వారు కొందరు తగ్గినప్పటికి బాధలేదు. ఏసుక్రీస్తు వెంట పన్నెండుగురుశిష్యులుండిరి. శంకరునివెంట నలుగురు శిష్యులుండిరి. వారి ఉపదేశములు బలమైనవి. కనుక అవి జనమును ఆకర్షించినవి తత్వశుద్ధిగల బుద్ధుని సందేశము అట్లే వ్యాపించినది. అందువలన ప్రచారకుల సంఖ్య గాక వారి ప్రచారములోని తాత్విక బలము ముఖ్యమైనది.

—వినోబా

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 జూలై 24
గురువారము

తిలక్ జయంతి

లోకమాన్య బాలగంగాధర తిలక్ జయంతి నిన్న అనగా జూలై 23 వ తేదీనాడు దేశమంతటను జరిగినది. కొంచెము ఆలోచించినచో మన దేశ నాయకుల జయంత్యుత్సవాలను జరుపవలసిన విధముగా మనము జరుపుటలేదని వెల్లడియగుచున్నది. మాతృదేశముకొరకు సర్వస్వము అర్పించిన బాలగంగాధర తిలక్ వంటి మహనీయుని జయంత్యుత్సవమును జరుపుటలో మన ఉత్సాహము చాలమట్టుకు సన్నగిల్లినదని యీ జయంత్యుత్సవాలు నిరూపించుచున్నవి. ఇది విచారకరమైన సంగతి.

బాలగంగాధర్ తిలక్ వంటి మహానుభావులు చేసిన త్యాగాల ఫలితమే మన దేశ స్వాతంత్ర్యము. స్వాతంత్ర్యమువచ్చిన పది సంవత్సరాలలోనే పూజనీయులైన జాతీయ నాయకుల సంస్మరణయందు మన చిత్తశుద్ధియొక్క లోపము వెల్లడియగుట అత్యంత శోచనీయమైన సంగతి. జాతిపితయైన గాంధీమహాత్ముని నామమునుగూడ మన స్వార్థప్రయోజనాలకొరకు వినియోగించుకొను స్వభావము యీ కాలమున గోచరించుచున్నదని చెప్పినచో మనము యే మార్గమున ముందడుగు వేయుచున్నామో స్పష్టముకాగలదు.

భారత జాతీయోద్యమ చరిత్రను మనము నాలుగు ఘట్టములుగా విభజించినచో వీనికి నలుగురు నాయకులను నిర్దేశింపవచ్చును. దాదాభాయి నౌరోజి, లోకమాన్య బాలగంగాధరతిలక్, గాంధీ మహాత్ముడు మరియు జవహర్ లాల్ నెహ్రూలు యీ నాలుగు ఘట్టాలకు నాయకులైన త్యాగమూర్తులు. దేశ స్వాతంత్ర్య సాధనకు యీ నలుగురు తమ సర్వస్వమును సమర్పించినారు. ఈ నలుగురి మహనీయుల జీవితాలు భారతజాతికి ఆదర్శపాత్రమైనవి; వీరి నామములు భారత దేశ చరిత్రలో ఆచంద్రతారార్కము చిరస్థాయిగానుండగలవు.

మన దేశములోని పరిస్థితులే యీ నలుగురు నాయకులు రాజకీయరంగములో ప్రవేశించుటకు ముఖ్య కారణము. దేశ సమస్యల ఒత్తిడివలననే యీ నలుగురు రాజకీయాలలో ప్రవేశించినారు. కాని స్వార్థప్రయోజనాలకొరకు, అధికారదాహముకొరకు, పదవుల సంపాదనకొరకు మాత్రము కాదని వారి జీవితాలు అడుగడుగున నిరూపించుచున్నవి. ఒకమారు యెవరోయొకరు బాలగంగాధర తిలక్‌తో మాట్లాడుచు "భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చినతరువాత మీరు యే స్థానమును అలంకరించదలచినారు"ని ప్రశ్నించగా ఆయన వెంటనే "నేను ఫెర్గుసన్ కళాశాలలో గణితశాస్త్రాధ్యాపకుడుగా పని జేయ దలచినాన"ని సమాధానము చెప్పినారట ఈ సమాధానము రాజకీయాల ఆకర్షణకు గురియగుచున్న మన విద్యాధిక యువతీ యువకులు గమనించదగియున్నది.

బాలగంగాధర్ తిలక్ స్వరాజ్యము నా జన్మహక్కని ఉద్ఘాటించి, తన జీవితమునంతయు దేశ స్వాతంత్ర్య సాధనకు అంకితము గావించి లోకమాన్యులైనారు. త్యాగమూర్తియైన లోకమాన్యుడు గొప్ప మేధావి; మహా విజ్ఞాని. గణిత శాస్త్రము, చరిత్ర పరిశోధన వేదాంతము ఆయనకు అత్యంత అభిమానపాత్రమై యుండినవి. ఆయన తన తీరిక సమయమును గ్రంథ రచనకు వినియోగించినారు. ఆర్యుల నివాస స్థానమునుగూర్చి ఆయన వ్రాసిన ఉద్గ్రంథము మిక్కిలి ప్రామాణికమైనది. భగవద్గీతకు తిలక్ వ్రాసిన భాష్యము చాల గొప్పది. గీతా రహస్యమును వివరించుటలో బాలగంగాధరుడు చూపిన నేర్పు అద్వితీయమైనది. విజ్ఞాన ప్రపంచమున బాలగంగాధరతిలక్ సమున్నతమైనస్థానము నలంకరించుచున్నారు. లోకమాన్యుని జీవితము సర్వవిధాల ఆదర్శపాత్రమైనది. త్యాగము, శీలము, విజ్ఞానము మూర్తీభవించి లోకమాన్య బాలగంగాధర తిలక్ రూపము దాల్చినవని చెప్పవచ్చును. స్వార్థము, అవినీతి దురాశ, దుర్మార్గములు ప్రబలుచున్న పరిస్థితులలో లోకమాన్యుని జీవితము దేశీయులకు సరియైన దారిని చూపించుచున్నది.

కేంద్ర హింద్ మజ్దూర్ సంఘం ఎన్నికలు

వరంగల్లు, జులై 23

హిందూ మజ్దూర్ సభ ఆధ్వర్యంలో వున్న స్థానిక వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు వరంగల్ జిల్లా కేంద్ర హింద్ మజ్దూర్ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈసమావేశానికి శ్రీ జి. రాధాకృష్ణ అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు: శ్రీ పి. ఉమారెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ మన్ మోహన్ సింగ్, ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శులు: యం. సోలోపతి, పి కోర్నెలు, కోశాధ్యక్షులు: శ్రీ రాంమూర్తి. సభ్యులు: మహమ్మద్ అబ్జల్, రాజవీరయ్య, కోటేశ్వరరావు, మైసయ్య, జాన్, అబ్బాస్ ఖాన్, యాదగిరి, బుచ్చికొమురయ్యగారలు. (మా వి)

1947 సం.పు. పారిశ్రామిక వివాదాలచట్టంలోని ప్రయోజనాల నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని నూలు వస్త్రముల పరిశ్రమను ఆరునెలల వరకు (అనగా 24-7-1958 నుండి) ప్రజోపయోగకరమైన సర్వీసుగా ప్రభుత్వం ప్రకటించింది.

సామ్రాజ్యవాదుల హస్తాలు ఎలా కట్టి పడవేయాలి?

తనధర్మాన్ని విస్మరించిన జోర్డాన్ రాజు

అరబ్ ఉద్యమం అవిభక్తమని నాసర్ ప్రసంగం

కైరో, జులై 23

"అంతర్జాతీయాలకు, సైనికవ్యూహ నిర్మాణాలకు, ప్రపంచాన్ని విరుద్ధ కూటములుగా విభజించడానికి మా ప్రజలు అంగీకరించరు" అని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ గత రాత్రి ప్రకటించాడు.

ఈజిప్టు విప్లవ షష్ఠమ వార్షికోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ నాసర్ గత వారం తన మాస్కో ప్రయాణము కృశ్చేవ్‌తో జరిపిన మంతనాలనుప్రస్తావించాడు. కృశ్చేవ్ సమస్యలను పరిష్కితులను అవగాహన చేసుకున్నాడు, అంతేకాదు దృఢ నిశ్చయాన్ని కూడా వెల్లడించాడని నాసర్ అన్నాడు. సామ్రాజ్యవాద సి. ఐ. డి లకు అంత ఉపయోగకరంగా ఉండవు కాబట్టి తమ మధ్య ఏమేమి విషయాలు చర్చకు వచ్చాయో తాను చెప్పబోనని నాసర్ తెలిపాడు.

తన విధ్యుక్తధర్మ మేమిటో విస్మరించి అరబ్ శత్రుకూటమితో సామ్రాజ్యవాదులతో చేతులు కలిపినందుకు నాసర్ జోర్డాన్‌రాజు హుస్సేన్‌ను తీవ్రంగా విమర్శించాడు. అరబ్ రాజ్యాలను పరస్పరం విడదీసివేయ్యేరు చేసి బలహీన పరచాలని సామ్రాజ్యవాదశక్తులు పనిచేస్తున్నాయని కూడా ఆతడారోపించాడు. అలాగే మునుపు ఈజిప్టును వేరుపరచ ప్రయత్నించారని నాసర్ అన్నాడు. అరబ్ ప్రపంచం ఎప్పుడూ ఏకఖండంగానే ఉంటుంది. స్వాతంత్ర్యం స్వపరిపాలనలకై సాగుతున్న అరబ్ ఉద్యమాన్ని విభజించడానికెవ్వరికీ తరంకాదు అని నాసర్ ప్రకటించాడు. (యు-పి-ఐ)

తానూ నాసర్ సమాలోచించుకున్నామని కృశ్చేవ్ ప్రకటన

మాస్కో, జులై 23

"సామ్రాజ్యవాదుల హస్తాలను ఎలాకట్టి పడవేయాలో నేనూ నాసర్ మాట్లాడుకున్నప్పుడాలోచించుకున్నాం" అని సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్ గతరాత్రి ఒక విందులో ప్రసంగిస్తూ గతవారం నాసిర్‌తో తాను జరిపిన మంతనాలను గురించి అన్నాడు. సమీప మధ్యప్రాచ్యాల్లో యుద్ధం లేకుండా చేయాలంటే ఏమి చేయాలన్న విషయంకూడా తామాలోచించామనీ కృశ్చేవ్ అన్నాడు.

నాసర్ గతవారం ఆకస్మాత్తుగా మాస్కోవెళ్ళి కృశ్చేవ్‌తో మాట్లాడిన విషయం పాఠకులెరిగినదే.

ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వం బలపడి తన స్వేచ్ఛను ప్రకటించుకుంటూ తన కృషిని తాను సాగించడానికి వీలైన వాతావరణానికై అవసరచర్యలను గురించి కూడా తాను నాసర్ చర్చించామని కృశ్చేవ్ గత రాత్రి అన్నాడు.

నాసర్‌తో చర్చలు జరపడం చాలా సంతోషంగా ఉందనీ నేను కమ్యూనిస్టును నాసిర్ కాకపోయినప్పటికీ మేమిద్దరం ఒక ఒప్పందానికి వచ్చాం అని కూడా కృశ్చేవ్ అన్నాడు.

గత రాత్రి పోలిష్ రాయబార కార్యాలయంలో విందు జరిగింది. నిన్న పోలిష్ జాతీయ దినోత్సవం జరుపబడింది.

"ఇరాక్‌లో జరిగిన సంఘటనలపట్ల మేము హర్షప్రకటిస్తున్నాం బగ్దాద్-బగ్దాద్ ఒప్పందాన్ని ఎదిరిస్తుందని ఎవరన్నా అనుకున్నారా? జులై 14 న అకస్మాత్తుగా బగ్దాద్ కొత్త బగ్దాద్‌గా అవతరించింది. కలోనియలిజం కృంఖలాల్ని బగ్దాద్ ఛేదించుకుంది. జాతీయ విముక్తి ఉద్యమాన్ని అణచివేయాలని సామ్రాజ్య వాదులు ప్రయత్నిస్తున్నారు. కాని వారాపని చేయజాలరు. వారి చేతుల శాశక్తి లేదు.

ఇరాక్ రిపబ్లికన్ ప్రభుత్వానికి మా అభినందనలు అందజేస్తున్నాము. సామ్రాజ్య వాదులకు భయపడకుండా విప్లవాన్ని నడిపిన ధైర్యశీలి ఇరాక్ ప్రస్తుత ప్రధానికి జోహార్లు. ఇరాక్ ప్రజలు చిర వర్ధిలుదు కావాలి" అని కృశ్చేవ్ తన ప్రసంగంలో పేర్కొన్నాడు.

జోర్డాన్‌నుండి బ్రిటిష్‌వారు లెబనాన్‌నుండి అమెరికన్‌వారు తమ సేనలను ఉపసంహరించుకొని విజ్ఞతను ప్రదర్శిస్తారని ఆశిస్తున్నానని కృశ్చేవ్ అన్నాడు. అరబ్బులు మార్క్సిస్టులు కారు. కాని వారు జాతీయ పతాకచ్ఛాయలో విప్లవాన్ని నడిపారని ఆతడు ప్రస్తావించాడు.

జాతీయ విముక్తిని సాధించడం ప్రజల ప్రథమ సోపానం, తరువాత వారేది తలుచుకుంటే అది చేస్తారు, ఏ ఎత్తుకు ఎక్కాలంటే ఆ ఎత్తుకు ఎక్కుతారు. తమకు ఇచ్ఛవచ్చిన రీతిని భవిష్యత్తును సృష్టించుకుంటారు. కాని దేశంలో విదేశస్తులెవ్వరూ ఉండరాదు, అంతే-అని కృశ్చేవ్ ప్రసంగిస్తూ ఉద్ఘోషించాడు.

కృశ్చేవ్ జోర్డాన్ రాజు హుస్సేన్‌ను విమర్శించాడు. జోర్డాన్ రాజు జోర్డాన్ ప్రజల విశ్వాసం కోల్పోయాడనీ లెబనాన్‌లో అధ్యక్షుడుగా ఉండదలిచిన చౌమాన్ మాత్రం అమెరికా బాయినెట్ల సాయంతో నిలువదలుస్తున్నాడనీ కృశ్చేవ్ అన్నాడు.

(యు. పి. ఐ)

జపాన్ తీర్మానంపై రష్యా వీటో

రష్యా సవరణలకు భద్రతా సంఘం తిరస్కృతి: నిరవధికంగా సమావేశం వాయిదా

న్యూయార్క్, జులై 23

గత రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత రష్యా 8వ సారి తన వీటో ఉపయోగించి భద్రతా సంఘంలో జపాన్ తీర్మానాన్ని ఓడగొట్టిన పిమ్మట భద్రతా సంఘ సమావేశం నిరవధికంగా వాయిదా వేయబడింది. ఐదు రాజ్యాల అధినాయక సమావేశానికి అవకాశం కల్పించడానికే ఇలా జరిగినట్లు భావిస్తున్నారు.

రష్యా వీటో ప్రయోగించేముందు జపాన్ తీర్మానానికి రష్యా కావించిన సవరణలను తిరస్కరించింది. దానిపై అనుకూలంగా రష్యావీటో ప్రయోగించింది. రష్యా సవరణలను తిరస్కరిస్తూ 8 మంది ఓటుచేశారు. జపాన్, స్వీడన్‌లు తటస్థంగా ఉన్నాయి.

అమెరికాను దురాక్రమణదారుగా పేర్కొంటూ లెబనాన్‌నుండి అమెరికా సేనల్ని ఉపసంహరించాలనిగల రష్యా సవరణను భద్రతా సంఘం తిరస్కరించిన వెంటనే మొత్తం జపాన్ తీర్మానాన్నే రష్యా వీటో చేసింది. మిగిలిన 10రాజ్యాలూ అనుకూలంగా ఓటుచేసినా రష్యా వీటోవల్ల లాభం లేకపోయింది. రష్యా తన వీటోను ప్రయోగించడం ఇది 8వ సారి.

జపాన్ తీర్మానం వీగిపోయిన వెంటనే భద్రతా సంఘానికి అధ్యక్షత వహించిన కొలంబియా ప్రతినిధి ఆల్బర్టో అరౌజో సమావేశాన్ని వాయిదా వేయాలని ప్రతిపాదించాడు. సోవియట్ ప్రతినిధి ఆర్కడీ సబోలోవ్ ఆక్షేపణలు తెలిపినప్పటికీ అయిదు దేశాల అధినాయక సమావేశము, జనరల్ అసెంబ్లీ సమావేశము సంభవించగల అవకాశాలున్నందున భద్రతా సంఘం సమావేశాన్ని వాయిదా వేయవచ్చునని అతడు తెలిపాడు.

లెబనాన్‌లో అమెరికన్ దళాలు ఇంకా తిష్ఠవేసుకొని ఉండగా భద్రతా సంఘం సమావేశం నిరవధికంగా వాయిదా పడరాదని సోవియట్ ప్రతినిధి అన్నాడు. భద్రతా సంఘం చివరకు అధికార రహితంగా తయారైందని అతడు విమర్శించాడు.

వీటో సభా కార్యక్రమాల నిర్వహణ పద్ధతులపై ప్రయోగింపబడరాదు కనుక రష్యా ప్రతినిధి వ్యతిరేకించినప్పటికీ అధ్యక్షుని ప్రతిపాదనపై భద్రతా సంఘం జి. ఎం. టి. 2040 లకు వాయిదా పడింది.

(యు-పి-ఐ)

సిరియా మీదుగా విమానయాన నిషేధం

జోర్డాన్, లెబనాన్‌లకు సిరియా తెలివిడి

అమ్మాన్, జులై 23

సిరియా భూభాగం మీదుగా ఏ విదేశీ వ్యాపార విమానంగాని ఎగురరాదని నేడు సిరియా ప్రభుత్వం ఒక నిషేధాన్ని ప్రకటించి జోర్డాన్, లెబనాన్ ప్రభుత్వాలకుతెలియజరిచింది

జోర్డాన్ లెబనాన్‌లమధ్య సిరియా మీదుగా రోజుకు మూడు కమర్షియల్ విమానాలు ఎగురుతూ ఉంటాయి.

సిరియా రాజధాని డెమాస్కస్‌కు రష్యానుండి విమానయానం అధికమైనందున రక్షణ చర్యగా యీ నిషేధం అమలు జరుపబడినట్లు తెలుస్తున్నది.

మంథెనలో మశూచిక వ్యాధివలన మరణాలు

మంథెన, జులై 28

మంథెనఎరుకలగూడెంలో మశూచి వ్యాధి సోకి సుమారు 15-18 మంది మరణించినారు. సుమారు 60-70 కుటుంబాలు మశూచి వ్యాధికి గురియైనవి. శాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మూల నర్సింహారెడ్డి శాలూకా వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షులు శ్రీ డి. రంగారావు ఎరుకలగూడెం వెళ్ళి వ్యాధికి గురియైన కుటుంబాలను పరిశీలించి మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపినారు.

ఈ వ్యాధి మంథెన మరియు చుట్టుప్రక్కల గ్రామాలలో వ్యాపించే అవకాశాలు గలవు. కావున తక్షణం చర్య తీసుకోవలసినదిగా స్థానిక మెడికల్ ఆఫీసర్ మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లను కోరారు.

వారు వెంటనే ఎరుకలగూడెంవెళ్లి వ్యాధి సోకినవారికి తగిన చికిత్స చేయుచు గ్రామంలో వ్యాధి వ్యాపించకుండా తగిన కట్టుబాట్లు చురుకుగా చేయుచున్నారు. (ఎ. వి.)

కృశ్చేవ్ సూచనకు అగ్రత్రయం జవాబు

"లక్ష్యశుద్ధితో ఒరులను నొప్పింపకుండా చర్చలు జరిగేట్లయితే సిద్ధమే"

వాషింగ్‌టన్, జులై 23

పశ్చిమ ఆసియా వ్యవహారాలను గురించి జెనీవాలో అయిదు అగ్రరాజ్యాల అధినాయకులు సమావేశమై చర్చలు జరుపాలని రష్యాప్రధాని నికిటా కృశ్చేవ్ జులై 19న కావించిన ప్రతిపాదనపై గతరాత్రి అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ బ్రిటిష్‌ప్రధాని మాక్మిలన్, ఫ్రాన్స్‌ప్రధాని డిగాల్‌లు జవాబులు పంపారు.

అందరూ అంగీకరించి ఇలా జరగాలని కాంక్షించేట్లయితే భద్రతా సంఘంలోనే అధివాయకస్థాయిని లేదా విదేశాంగ మంత్రుల స్థాయిని జరిగే సమావేశములో పాల్గొనేందుకు అమెరికా తప్పక సంసిద్ధ పడగలదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సోవియట్ ప్రధానికి జవాబిచ్చారట.

ప్రపంచశాంతికి తీవ్రాఘాతం ఏర్పడే ప్రమాదమున్నదని కృశ్చేవ్ కావించిన ప్రకటనకు చెందిన పరిస్థితిని పరిశీలించేందుకు భద్రతా సంఘానికి అధికారం ఉందని ఐక్ పేర్కొన్నాడు.

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్ నికిటా కృశ్చేవ్‌కు తాను అందజేసిన సమాధానంలో ఇటువంటి సమావేశాల లక్ష్యం ఓట్లద్వారా విభేదాలను సమోదు చేసుకోడం శాకఫల ప్రదమైన అంగీకారాలకు రావడంగా ఉండాలని అన్నాడు. సైనిక కక్ష్యలానికి దారితీసే పరిస్థితి యీనాడుందని కృశ్చేవ్ వెల్లడించిన భావముతో మాక్మిలన్ అంగీకారం తెలుపలేదు.

జోర్డాన్‌లో బ్రిటన్ దురాక్రమణకు పాల్పడిందన్న అభిప్రాయం కృశ్చేవ్ వెల్లడించినందుకు కూడా మాక్మిలన్ ఆక్షేపణ తెలిపాడు.

అధినాయక సమావేశం ఏదైనా ఒప్పందానికి రావడానికి ఉద్దేశించి జరగాలని మాక్మిలన్ ప్రస్తావించాడు.

ఫ్రెంచి ప్రధాని డిగాల్ తన ప్రత్యుత్తరంలోమధ్యప్రాచ్య పరిస్థితిపై అధినాయక సమావేశానికి ఫ్రాన్స్ సుముఖంగా ఉందని తెలిపాడు. ఒకవేళ ప్రస్తుతం సాగింపబడుతున్న ఐక్యరాజ్యసమితి భద్రతాసంఘం చర్చలు విఫలమైతే అప్పుడు అధినాయక సమావేశంకోసం ప్రయత్నాలు సాగించాలని డిగాల్ అభిప్రాయంవెల్లడించాడు. ఈపరిస్థితిలో అధినాయకసమావేశంలో పాల్గొనవలసిన రాజ్యాలు, సమావేశస్థలం, తేదీ మున్నగు అంశాలపై చర్చలకు ఫ్రాన్స్ సంసిద్ధమేనని డిగాల్ వ్రాశాడు.

కృశ్చేవ్ ప్రకటనలోగల అనేక పదాలు అధినాయక సమావేశంలో పాల్గొనవలసినవారిమధ్య సహోద్యక్షు అనుకూలంగాలేవని డిగాల్ తన లేఖలో పేర్కొన్నాడు. నిర్దిష్టలక్ష్యముతో పవిత్రహృదయాలతో సమస్యలపట్ల సమాలోచనలు సాగించినప్పుడే అధినాయక సమావేశము ప్రపంచ కల్లోల తీవ్రతను పరిష్కరించగలుగుతుందని ఫ్రెంచిప్రధాని పేర్కొన్నాడు.

పూనావద్ద జెట్ ప్రమాదం

ఒక పైలట్ మృతి

పూనా, జులై 23

ఇండియన్ ఏర్‌ఫోర్స్‌కు చెందిన ఒకజెట్ విమానం యిక్కడికిసమీపానగల వనదరి ప్రాంతంలో కూలిపోయినందున అందులో ఉన్న పైలట్ ఒక్కడూ మరణించాడు.

మామూలుశిక్షణకొరకు యీవిమానం విడువబడింది. ప్రమాదకారణం తెలియలేదు. విమానం కూలిపోగానే మంటల్లో మండిపోయింది.

వానవరి కంటోన్మెంటువద్దగల మిలటరీ ఆసుపత్రికి సమీపంలో ఒక బజారు ప్రాంతంలో విమానంకూలిపోయినప్పటికీ ఎవరికీ ఎట్టిప్రమాదమూ సంభవించలేదు. ఈవిమానము గ్వాలియర్ లేన్ అనబడే ఒక వసతి ప్రాంతంనుండి దూసుకుపోవడానికి ప్రయత్నించగా యీ ప్రమాదం జరిగి వసతి ప్రాంతానికి 15 అడుగుల దూరంలో మాత్రమే కూలిపోయింది.

(యు. పి. ఐ.)

.....

రాష్ట్ర స్థాయిని వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘం

ఏర్పాటుకై కామర్స్ పరిశ్రమల ఫెడరేషన్ అభ్యర్థన

హైదరాబాద్, జులై 23

ఆహార ధాన్యాల ధరలను స్థిరీకరించే అధికారాలతో రాష్ట్ర స్థాయిని వ్యవసాయ ధరల సంఘాన్ని ఒకటి ఏర్పాటు చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ కామర్స్ పరిశ్రమల ఫెడరేషన్ ప్రభుత్వాన్నికోరింది. ఇకముందు ధరల పెరుగుదలకు అస్కారం యివ్వకుండా యీ సంఘం పనిచేయాలని సూచించబడింది.

విత్తనాలు నాటే సమయంలోనే అవసర ఆహార ధాన్యాలన్నింటికి కనిష్ఠ గరిష్ఠ ధరలు ప్రకటించాలనీ దీనివల్ల రైతు తన ఫలసాయం ఎంత విలువగలదో లెక్కించుకొని జాగ్రత్త పడగలడనీ దీనివల్ల వ్యాపారస్తులు శాస్త్రతమాయించడమే కాక రైతుకు ప్రోత్సాహం కూడా లభిస్తుందనీ కామర్స్ పరిశ్రమల ఫెడరేషన్ కేంద్రానికి సూచించింది.

కె. ఇ. ఎం. ఆసుపత్రి అభివృద్ధి

బెడ్ల సంఖ్య 310 నుండి 400కు పెంచింపు

హైదరాబాద్, జులై 23

నికింద్రాబాద్‌లోని కె-ఇ-ఎం ఆసుపత్రిని టీచింగ్ ఆసుపత్రిగా మార్చారు. గాంధీ మెడికల్ కాలేజి దానికి చేర్చబడుతుంది. ఆసుపత్రిలోని బెడ్ల సంఖ్య 310 నుండి 400కు పెంచబడుతున్నది.

నగరంలోని రెండు వైద్య కళాశాలలు-ఉస్మానియా వైద్య కళాశాల, గాంధీ వైద్యకళాశాలలు-వాటికి అనుబంధించబడిన ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వం రు. 1 కోటిని కేటాయించినది. కర్నూలు, గుంటూరు, విశాఖపట్నంలోని వైద్యకళాశాలల అభివృద్ధికికూడ అంతమొత్తంకేటాయించబడింది.

ఉస్మానియా వైద్యకళాశాలకు రు. 65 లక్షల ఖర్చుతో రెసిడెన్సీ ఆవరణలో ఒక కొత్త భవనాన్ని నిర్మించాలనే పథకంకూడ ఉంది.

స్థానికఫండ్ ఆసుపత్రుల్ని ప్రభుత్వం తీసుకోవాలనే పథకం ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి పూర్తవుతుంది. తగిన ఆర్థికపాటవం గల స్థానిక సంస్థల క్రిందనున్న ఈ ఆసుపత్రులు యితర ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయిలో నిర్వహించబడటం లేదు.

నిడదవోలు మునిసిపాలిటీ

సమిశ్రిగూడెం, సింగవరం చేర్పనందున ప్రజల అసంతృప్తి

తాడేపల్లిగూడెం, జులై 28

స్థానిక మునిసిపాలిటీ జనన మరణాల రిజిస్ట్రార్‌ను నియమించడానికి నిర్ణయించినది.

దోభిఘాటాలకై సమకూర్చబడిన భూమిని సేద్యానికై వేలం చేయడానికి కూడ నిర్ణయించబడింది ఆ నిర్ణయానికి రు. 35,000 ఖర్చు తుంచగనుక అది యిప్పట్లో సాధ్యం కానందున దానిని వేలం చేయడానికి నిరయించబడింది.

నిడదవోలు మునిసిపాలిటీ

నిడదవోలు, కెట్టిపేట, అట్లపాడు, తిమ్మరాజుపాలెం, లింగంపల్లి పంచాయితీలతో నిడదవోలు మునిసిపాలిటీని ఏర్పాటుచేయడానికి అధికారులు నిర్ణయించారు. అయితే సమిశ్రిగూడెం, సింగవరం గ్రామాలను అందు చేర్చనందుకు చాల మంది అసంతృప్తి చెందారు

తణుకు, పైడిపర్రు, మరో గ్రామంతో మునిసిపాలిటీని నెలకొల్పాలని నిర్ణయించబడింది. తణుకు పంచాయితీ గత వారం సమావేశమై మండపాక గ్రామాన్ని చేర్చితే తమకు అభ్యంతరముండదని పేర్కొంటూ తీర్మానం చేసింది. అయితే మండపాక పంచాయితీ తణుకు మునిసిపాలిటీలో చేరడానికి వ్యతిరేకిస్తున్నది.

తుమ్మలపల్లికి సన్మానం

శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు ఎగువ సభకు ఎన్నికయినందుకు ఆయనను సన్మానించడానికి జులై 20 వ తేదీన స్థానిక బాలికల హిందీ పాఠశాలలో సమావేశం జరిగింది. అందు గెలపొందిన విద్యార్థినులకు శ్రీ వీరభద్రరావు సర్టిఫికెట్లను పంచారు. అకివీడు పంచాయితీ అధ్యక్షుడు శ్రీ పులవర్తి వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు శ్రీయుతులు సత్యనారాయణమూ



రంగురంగులవి వివిధ డిజైనులలో లభించే
నటరాజ్
ప్లాస్టిక్ షీటింగులు
వర్షాకాలములో వాడుటకు బాగుంటాయి. నటరాజ్ ప్లాస్టిక్ షీటింగులో తయారైన రెయిన్ కోట్లు చౌకగా ఉంటాయి, వీటలు పడవు. అంటుకోవు మరియు చాల కాలము మన్నుతాయి.
ది బోర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
16, అపోలో స్ట్రీట్, బొంబాయి-1.

రాజా ప్లాస్టిక్ క్లాత్—సొగసైనవి, బాగా మన్నుతాయి మరియు పొదుపు చేకూరుస్తాయి!
81.582-TEL. EVEREST

8 వ సంయుక్త వారము
వినోద ప్రొడక్షన్స్ వారి
* మహాదేవి *
తా॥ సావిత్రి, ఎమ్. ఎన్. రాజం, ఎమ్. పి. రామ్‌చందర్.
రీగల్ సెలెక్ట్
హైదరాబాద్. బొల్లారమ్.
మరియు రాధాకృష్ణ- మహబూబ్‌నగర్.
Cima పూర్ణా రిలీజ్.

6 వ సంయుక్త వారము
ప్రతిభావాణి
దొంగలున్నారు జాగ్రత్త!
ఆ. వరలక్ష్మి. గిరిజ. జగ్గయ్య. రాజనాల. గుమ్మడి. సి.ఎస్.ఆర్. హేమలత. ఆదెప్పు.
పూర్ణా
కమల్ & ప్యారడైజ్
హైదరాబాద్. సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి వరంగల్.
(CIMA) పూర్ణా విడుదల.

4 వ సంయుక్త వారము
దీప్- ప్రదీప్ వారి
* పోలీస్ *
తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, దీప్ ఖోస్లా.
ప్రభాత్ - హైదరాబాద్.
ఆఖరి రోజు.
అజంతా- సికింద్రాబాద్.
(Trupix)

నేడే చూడండి.
ఎమ్. ఎ. వి. పిక్చర్స్
ముందడుగు
[తెలుగు]
తా॥ జగ్గయ్య, జానకి, ఆర్. నాగేశ్వరరావు, గిరిజ, హేమలత, వై. వి. రావు.
సాగర్ & అలంకార్
హైదరాబాదు. సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6-0, 9-30 గం॥
రాజశ్రీ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.
(CIMA)

రేడియో

హైద్రాబాద్

శుక్రవారం, జూలై 25

405.4 మీటర్లు (740-కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 షేక్ హసన్ సాహెబ్; నాదస్వరం, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 అం జా దాస్ ఆప్టే: భజన్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఘజల్ (భ), 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-45 వాద్య గుంజార్ (భ), 1-50 తె-వా, 2-00 వేణువు (భ), 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆగ్నేయ ఆసియా లో మన ఇరుగు పొరుగు రాజ్యాలు: జావా - పరిసంగము, సంస్కృతపాఠము, 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే), 3-30 విరామసంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ స్త్రీల కార్యక్రమం వీటిని ఎదుర్కొవాలి: చిల్లరజబ్బులు పరిసంగము, జీవనప్రగతి, పాతపాటలు, ఊరి బావి ముచ్చటలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ ఒక గ్రామమునుండి పిల్లల కార్యక్రమము, 7-30 మధుర మణి అయ్యర్ (మద్రాస్ నుండి రిలే). 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 గీతావళి, 9-50 గాంధీచర్చ (హిందీ). 10-00 సలామ్ బాల్ మర్మియా, 10-15 మర్మియాబాల్ నాహ, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 పరిసార తరంగిణి 6-40 భక్తిరంజని: దేవీస్తుతి (ఎ-భ), 7-00 తె-వా, 7-15 ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, 7-40 గాంధీచర్చ-భజనావళి, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్ సంగీత్ (ఎ-భ), 1-30 శ్రీ య వాద్య సంగీతము (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వేణువు: నిలయ విద్వాంసుడు, 2-20 హైద్రాబాద్ నుండి రిలే, 2-50 వేణువు: నిలయ విద్వాంసుడు, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు: బడిలో నాటకశాల: రాజ్యశ్రీ నాటిక, సంగీత పాఠము, 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము (స్త్రీలకు) 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మధురమణి అయ్యర్ (మద్రాసు నుండి రిలే), 9-00 అం-వా, 9-15 మాయా పరివరుడు (మను చరిత్రము నుండి) నాటిక, రేడియోఅనుసరణ: వింజమూరి శివరామరావు, 9-30 గీతావళి (హైద్రాబాద్ నుండి రిలే), 9-50 ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి

హైద్రాబాద్, జులై 23

అనంతపురం జిల్లాలో జక్కలుడికి, గంగిగెర గ్రామాలలో 62 వ్యవసాయక, 85 గృహదీప ప్రయోజనాల కొరకు రాయలసీమ పవర్ సిస్టంనుండి రు- 1,88,000 ఖర్చు అంచనాతో విద్యుచ్ఛక్తి సప్లయి విస్తృతీకరించటానికి ప్రభుత్వం ఆమోదించింది.

అదేవిధంగా కర్నూలుజిల్లా ఆదోని తాలూకా హాల్వి గ్రామంలో 4 పారిశ్రామిక, 211 గృహదీప, 16 వీధి దీప ప్రయోజనాలకు రాయలసీమ పవర్ సిస్టం నుండి రు- 1,28,900ల ఖర్చు అంచనాతో విద్యుచ్ఛక్తి సప్లయి చేయు కార్యక్రమాన్ని ప్రభుత్వము మంజూరు చేసింది.

బగ్దాద్‌లో ఇద్దరు జోర్డాను మంత్రుల హత్య

అమ్మాన్, జులై 23

ఇరాక్- జోర్డాన్ యూనియన్ [అరబ్ యూనియన్]కు చెందిన ఇరువురు జోర్డాన్ మంత్రులు బగ్దాద్‌లో జులై 14న విప్లవకారులచే హత్యకావింపబడినట్లు తెలుస్తున్నది.

అరబ్ యూనియన్ డిప్యూటి ప్రధాని ఇబ్రహింహాషిం, రక్షణమంత్రి సులేమాన్ టెకాన్‌లు పిరిద్దరూ జోర్డాన్‌కు చెందినవారే- బగ్దాద్‌లో హత్యచేయబడినట్లు గతరాత్రి అధికార పూర్వకంగా వెల్వడింది.

యాదగిరిగుట్ట యాత్రికులకు సూచన

యాదగిరిగుట్ట, జులై 23

యాదగిరి దేవస్థానం కమిటి వారిలా ప్రకటిస్తున్నారు:-

యాదగిరి లక్ష్మీనృసింహ స్వామి వారిని దర్శించగోరుభక్తులు యింత వరకు రాయగిరి రైల్వేస్టేషన్‌లో దిగి వచ్చుచుండిరి. ఇప్పుడు రాయగిరి గ్రామమునుండి యాదగిరిగుట్ట కింది వరకు ప్రభుత్వమువారు రోడ్డువేస్తున్నారు. కావున రాకపోకలు ఆపివేసినారు. కాగాభక్తులువంగపల్లిస్టేషన్‌లో దిగిన వారికి టాంగా సౌకర్యము లభించి, యేయిబ్బందిలేక యేగుట్టను చేరవచ్చును.

మోటారుకార్లలో వచ్చుభక్తులు హైద్రాబాద్ - హన్మకొండ రోడ్‌లో వంగపల్లి సమీపమునగల 87/1 నెంబరు మైలునుండి కాసువేసిన గుట్ట వరకు వచ్చుటకు మంచిరోడ్డుకలదు."

బీద విద్యార్థులకు అమ్మనబోలు రాజయ్యశ్రేష్ఠి సహాయము

సికింద్రాబాద్, జులై 23

సుప్రసిద్ధ వర్తకులు సికింద్రాబాదు వాస్తవ్యులు శ్రీ అమ్మనబోలు రాజయ్యశ్రేష్ఠి ప్రతి సంవత్సరము బీద విద్యార్థులకు తగిన ధనసహాయము చేయుచు విద్యాభివృద్ధికి తోడ్పడుచున్నారు.

దుర్వాసులు, (బి.ఇ. ప్రథమ) చదువుచున్న విద్యార్థికి వీరు ఆరు సంవత్సరములనుండి అన్నివిధాల సహాయపడుచున్నారు. ఈ సంవత్సరము ఈ విద్యార్థికి 200 రూపాయిలు ఫీజులై యిచ్చినారు. పుస్తకాల కగుఖర్చు గూడ యిస్తామని అన్నారు. ఇంతేగాక బి.ఇ. కోర్సు పూర్తిఅయ్యేవరకు అగు వ్యయముకూడ తామే భరిస్తామని శ్రేష్ఠిగారన్నారు. ఇంతేగాక వీరి అండన అనేక యితర విద్యార్థులు ప్రాథమిక విద్య మొదలు కాలేజి విద్యవఱకు చదువుచు వారివరకు సహాయము పొందుచున్నారు. ఎ. గోవర్ధన్ డిప్లొమా మైనింగు చదువుచున్న విద్యార్థికూడ రెండు సంవత్సరములనుండి అన్నివిధాల సహాయము పొందుచున్నాడు.

(ఒ. వి.)

నేటివార్తలు

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, జులై 23

120- శేర్లు. వల్లా ఒక్కంటికి

దొడ్డువియ్యం	56-0-0	59-0-0
నెంబర్లు కొ॥	59-0-0	62-8-0
సాంబర్లు కొ॥	67-0-0	70-0-0
మూకలు	36-0-0	51-0-0
వరంగల్ సాగు॥ కొ॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి	58-0-0	60-14-0
కందులు చిన్నవి	54-0-0	54-14-0
మినుములు	56-8-0	57-0-0
పెసలు	49-0-0	49-8-0
తెల్లం	44-0-0	50-0-0
పెసర్లు కొత్తవి		70-0-0
తెల్లజొన్నలు	40-0-0	42-8-0
పచ్చజొన్నలు		40-0-0
మిరపకాయలు	170-0-0	210-0-0
వసుపు	59-0-0	60-0-0
వుల్లిగడ్డ కొ॥	14-0-0	18-8-0
చింతపండు కొ॥	45-0-0	60 0-0
తెల్లనువ్వులు	100-0-0	112-0-0
బోధన్ శక్కర (నం॥18)		107-0-0
పెద్దకందిపప్పు	77-0-0	80-0-0
చిన్నకందిపప్పు	70-0-0	75-0-0
పెసరపప్పు	82-0-0	83-0-0
పెసరపప్పు	90-0-0	97-0-0
మినుపపప్పు	74-0-0	77-0-0
లంకపిండి		65-0-0
ఆముదాలు		67-0-0
12 శేర్ల మణుగు		
అల్లం	6-0-0	6-8-0
యెల్లిగడ్డ	7-0-0	11-0-0
పల్కు సూపె		17-5-0
ఆలుగడ్డలు	5-12-0	6-4-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వరంగల్లులో ఓవర్ బ్రిడ్జిలకై అభ్యర్థన

కేంద్ర రైల్వేశాఖ జాప్యం చేయరాదని విజ్ఞప్తి

(స్వ వి)

వరంగల్, జులై 23

గత 17 వ తేదీ గురువారంరాత్రి సుమారు 8 గంటలకు సుక్‌దేవ్ అనే 20 సంవత్సరాల కుర్రవాడు వరంగల్ స్టేషన్ సమీపమునుండి రైలురోడ్డు దాటుతూ శీఘ్రంగా గాయపడినాడు.

సుక్‌దేవ్ వరంగల్‌లో పని చేస్తున్నాడు. సాయంత్రం వరంగల్ స్టేషన్ దక్షిణ భాగమునగల తనఇంటికి వెళ్ళి అన్నంతిని వస్తుండగా రైలురోడ్డు దాటవలసి వచ్చింది. లైట్ ఇంజన్ పట్టాలపై ఉన్నది. సుక్‌దేవ్ ఆడబ్బాల సందులో నుండి వచ్చేవరకు అది కదిలి అతని కుడిచేయి, కాలు తెగిపోయినవి. వెంటనే రైల్వే పోలీసు వారు పంచనామాజరిపి అతనిని మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పటాలుకు తీసుకొని వెళ్ళారు. అచ్చట అతని పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదనిభావించబడుతున్నది. వరంగల్ కు నగర మధ్యంలోనుండి రైల్వే లైను కలదు. వరంగల్ కుఉత్తర భాగములో మశెవాడ, గిర్మాజిపేట, పాపయ్య పేట మొదలగువాడ్డులు కలవు. దక్షిణంవైపు వరంగల్ కోట, రంగశాయిపేట, శివనగర్ మొదలగుపేటలు కలవు. దక్షిణంవైపు నివసించుతూన్న ప్రజలలో సూటికి 80 వంతుల మంది మిల్లు కార్మికులు, బజార్ కూలీలు మరియు హమాలీలు, గుమస్తాలు వారు ప్రతిరోజు ఉత్తరభాగంలోఉన్న మిల్లులకు,పాములకు రావలసిఉంటుంది వారు ప్రతినిత్యం కనీసంరెండుమూడు పాములయినా రైల్వేలైను దాటవలసి ఉంటుంది. కాగావారు ఒక్కొక్కసారి గంటల తరబడి వరంగల్ గేటు వద్ద నిలవబడవలసి ఉంటున్నది. అందుకై వారు లెక్కచేయకుండా ప్రాణాలు తెగించి రైల్వేలైను దాటుటకు పూనుకొంటున్నారనటంలో ఆశ్చర్యమేమీ లేదు. కాబట్టేవారు ఇటువంటి ప్రమాదాలకు గురిఅవుతున్నారు.

ఈ ప్రమాదాలను అరికట్టుటకు వరంగల్లు మర్చంట్సు యూనియన్ వారు, కన్సల్టేటివ్ కమిటీవారు వరంగల్లు గేటువద్ద ఓవర్ బ్రిడ్జిని వెంటనే నిర్మించాల్సిన అవసరమునుగురించి గత కొద్ది దినాలుగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ఎన్నో విజ్ఞప్తులను పంపుకొన్నది. కాని యీ విజ్ఞప్తులు ఎవరూ కాతరు చేయనట్లు తోచుచున్నది.

కాబట్టి యిప్పటికైనా ప్రజల జీవితాల భద్రతకుగాను కేంద్ర రైల్వే శాఖవారు- రాష్ట్రప్రభుత్వం కనీసం వరంగల్లులోగల రెండు గేట్లపైన ప్రజలు నడవటానికి రెండు ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలి. లేనిచో ప్రజలకు యెంతో యిబ్బంది కలుగటమే కాక ప్రాణహానికూడా కలుగగలదని భావించ బడుతూంది.

అగ్గిపెట్టెల చిల్లర అమ్మకం ధర

న్యూఢిల్లీ, జులై 23

అగ్గిపెట్టెలపై వుదహరించబడిఉన్న ధరలకంటె ఎక్కువ మొత్తానికి చిల్లర వర్తకులు అగ్గిపెట్టెలను విక్రయిస్తున్నారని, స్థానిక పన్నులు చెల్లించవలసి వున్నందున ఆ ధరకు విక్రయించడం జరుగుతున్నదని కారణం చెపుతున్నారని, అగ్గిపెట్టెలపై ఉదహరించబడిన ధరలో స్థానిక పన్నులు కూడచేరేవున్నాయనీ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ రెవిన్యూ విభాగం ఒక పత్రికా ప్రకటన చేసింది.

1944వ సంవత్సరపు సెంట్రల్ ఎక్సైజు నిబంధనల క్రింద అగ్గిపెట్టెల ఉత్పత్తిదార్లు అగ్గిపెట్టెలపై చిల్లర అమ్మకంధర వుదహరించవలసి వున్నదనికూడ ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

లంచం పుచ్చుకున్న వేరానికి రైల్వే హావల్దారుకు కఠినశిక్ష

న్యూఢిల్లీ, జులై 23

రైల్వే ఆవరణలోని ఒక పిల్లి శాలువలో బట్టలు ఉతకడానికి లంచం పుచ్చుకుని చాకలి వారికి అనుమతి ఇచ్చినందుకు కేంద్ర రైల్వే రక్షణ దళంలో పనిచేస్తూన్న ఒక హావల్దారుకు గ్రేటరు బొంబాయి ప్రత్యేక న్యాయమూర్తి ఒక ఏడాది కఠినశిక్ష విధించారు.

వనమహోత్సవము

వంగమర్తి, జులై 23

స్థానిక పాఠశాలలో శ్రీ దాసిరెడ్డి అధ్యక్షతనవనమహోత్సవముజరుపబడినది. ఆ సమావేశములో శ్రీ కె. యాదగిరి, శ్రీ కె. పుల్లయ్య మున్నగువారు వనమహోత్సవప్రాముఖ్యమునుగురించియు వృక్షములవలన మనకు కలుగు లాభములను గురించి ప్రసంగించిరి.

ప్రధానోపాధ్యాయిని సిస్టర్ కార్ల ధన్యవాదములతో సమావేశము సమాప్తమాయెను.

తదుపరి పిల్లలకు మిఠాయి పంచబడెను

ఆస్ట్రియాపై అమెరికా విమానాలు

ఒక వివరణ

వాషింగ్టన్, జులై 23

మధ్యప్రాచ్య వ్యవహారాల తీవ్రత వల్ల ముందు గమనికలేకుండావైనా అమెరికా విమానాలు ఆస్ట్రియాభూభాగంమీదుగా ఎగిరిఉంటే విచారం వెల్లడిస్తున్నామని అమెరికా ప్రభుత్వం ఆస్ట్రియాకు తెలిపింది. అనధికారపూర్వకంగా ఆస్ట్రియామీదుగా విమానయానం అనేది పూర్తిగా గతవారం నిషేధపరుపబడింది.

ఆస్ట్రియామీద అమెరికా విమానాలు ఎగురుతున్నాయంటూ రష్యా ఆక్షేపణ తెలిపినందుకు అమెరికా ప్రస్తావించి ఆస్ట్రియా స్వతంత్రదేశమనీ దాని తరపున రష్యా ఆక్షేపణ పంపవలసిన అవసరంలేదనీ పేర్కొన్నది.

.....

సైప్రస్‌లో అరెస్టులు

నికోసియా, జులై 23

సైప్రస్‌లోని అనేక ప్రాంతాల్లో యీతెల్లవారుజామున అనేకమంది గ్రీకులపై పోయిట్టుఅరెస్టుచేయబడ్డారు ఈఅరెస్టులతోపాటు సైప్రస్ అంతటా 43 గంటల కర్ఫ్యూ విధించబడింది. గవర్నర్ సర్ హార్డ్‌ఫుట్ యీ విషయమై అధికార వివరణమేమీ కావించలేదు.

సైప్రస్‌లో నగరాలమధ్య గ్రామాలమధ్య టెలిఫోన్ సంబంధాలన్నీ తెంపివేయబడ్డాయి.

ప్రాంతీయ తంతితపాలాశాఖ ఉద్యోగుల సభ

వరంగల్, జులై 23

వరంగల్ ప్రాంతీయ తంతితపాలాశాఖ మూడవతరగతి ఉద్యోగుల 4 వ వార్షిక మహాసభకు హైద్రాబాద్ ప్రాంత తంతితపాలాశాఖ డైరెక్టర్ శ్రీ బి.యస్.రావు ప్రారంభోత్సవం చేశారు. వారు యీసమావేశములో మాట్లాడుతూ ఐక్యత, ప్రజామన్నన పొందటం ఎంతో అవసరమనిఅన్నారు. సేవాభావంతో పనిచేయాలని కూడా వారు సెలవిచ్చారు.

సమావేశానికి శ్రీ టి.హయగ్రీవాచారి అధ్యక్షతవహించారు. కార్యదర్శిగారు వార్షిక నివేదిక చదివి కృతజ్ఞతలు తెల్పివారు.

కోటప్రాంతంలో హత్య

గత గురువారం అరిసెన గోవిందు అనే ఒకగుమాస్తాను వరంగల్లు కోటలో గలతన గృహంలో నిద్రిస్తూయుండగా ఎవరో హత్యగావించినట్లు తెలియవచ్చింది. పంచనామా అనంతరం శవపరీక్షచేయబడి శవమును వారిబంధువులకు అప్పగించబడింది. వరంగల్లు ఇల్లా పోలీసువారు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ వి)

.....

హుస్నాబాదులో సంస్కృత పాఠశాల స్థాపన

హుస్నాబాద్, జులై 23

గ్రామ పంచాయతి ఆధ్వర్యాన సంస్కృతపాఠశాల స్థాపించబడింది. దీనికి శ్రీ బి.లక్ష్మీకాంతారావుగారు ప్రారంభోత్సవం జరిపిరి. పాఠశాలలో ప్రస్తుతము 22మంది విద్యనభ్యసించుచున్నారు.

సంస్కృత పండితులైన శ్రీ శేషం నరహరిస్వామి ఉపాధ్యాయులుగా నియమింపబడినారు. ఈపాఠశాల కుల మత వర్గ విభేదములు లేకుండా చెప్పబడును. (ఒ.వి.)

.....

కుట్టివెల్లోడి పిల్లలవసతిగృహ నిర్వహణ, అజ్మాయిషీకొరకు ఏర్పరచిన సందర్శకుల సంఘంనుండి రాజీనామాచేసిన శ్రీ వైద్యనాథస్థానములో ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్ వర్కు హైదరాబాదు శాఖ గౌరవసాధారణ కార్యదర్శి శ్రీజానకీ ప్రసాద్ నియమించబడినారు.

భూయజ్ఞ నిబంధనల పొడిగింపు

హైద్రాబాద్, జులై 23

1951 సం.పు శ్రీ ఆచార్య వినోబాభావే సర్వోదయ భూయజ్ఞ హైదరాబాదు భూమిశిస్తు నిబంధనలు 9-8-58 నుండి మరొక ఆరు నెలలపాటు తెలంగాణా ప్రాంతములో వర్తింపజేయబడాలని ప్రభుత్వము ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికీ యీ సందర్భంగా సమగ్రమైన శాసనం చేయుటకు మరికొంతకాలము పడుతుంది. కనుక యీవిధంగా పొడిగింపు జరిగింది.

ధర్మాదాయ పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ ఎ. భగవంతరావుగారు జులై 27 వ తేదీ రాత్రి బైలుదేరి ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు రాష్ట్ర ప్రతినిధుల సమావేశములో పాల్గొనుటకై పూనాకు వెళ్ళుతారు.

కల్లుగీత సహకార సంఘాలు సరిగా పని చేయడం లేదు

లోపాలను తొలగించాలని ఆంధ్రప్రదేశ్ అబ్కారీ కంట్రాక్టర్ల పనివారల సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 23

ఐ.ఎన్.టి.యు.సికి అనుబంధించబడిన ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజ్ కంట్రాక్టర్ల ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎ ముత్తయ్య ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"1958 జూన్ 29వ తేదిన ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజ్ కంట్రాక్టర్ల పనివారల సంఘం నిర్వాహకులు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఒక మెమోరాండంను సమర్పిస్తూ ఉభయ నగరాలలో పనివారలు సహకార ప్రాతిపదికపై నడపడానికిగాను నాల్గు కల్లు కాంపౌండుల నివ్వాలనికోరింది.

"గత సంవత్సరం 7 సహకార సంఘాలు నెలకొల్పబడినవనీ, ఈ సంవత్సరం మరికొన్ని నెలకొల్పబడుతాయనీ 1958 జులై 19 తేదీ పత్రికలలో ప్రభుత్వ ప్రకటన వెలువడింది. ఇదెంతో సంతోషదాయకమైనది. అయితే ఈ సహకార సంఘాలు పని జరకేమైనా ఉపయోగకరంగా ఉంటాయా? అని ప్రశ్నిస్తున్నాను. పెద్ద పెద్ద పెట్టుబడుదారులు ఈ సహకార సంఘాల పేరుతో దురదృష్టవంతులైన పనివారలను దోపిడి చేస్తున్నారు. ఈ సహకార సంఘాలలో ఒకటైనా పనివారికి ప్రయోజనాన్ని కల్గించిన దేమో తెలుసుకొన గోరుతున్నాను. పెట్టుబడిదారుల అధీనంలోగల అట్టి సహకార సంఘాలను స్వార్థపరులైన చాలమంది అబ్కారీ ఉద్యోగులు పరోక్షంగా బలపరుస్తున్నారు. అయితే ఈ సంవత్సరం అట్టి వ్యవహారం జరగకుండా జాగ్రత్త తీసుకోబడింది.

అబ్కారీశాఖ కంట్రాక్టులిచ్చే మామూలు పద్ధతి ఈ సంవత్సరం మార్చబడింది. ముందుగా జిల్లాలలోనూ, ఆ తరువాత ఉభయ నగరాలలోనూ కంట్రాక్టులిచ్చే పద్ధతి తారుమారైనది. ఈ మార్పుకుగల కారణాల్ని దర్యాప్తుచేస్తే స్వార్థపరులు దీని వెనుక ఉన్నట్లు స్పష్టంకాగలదు.

"అబ్కారీ కంట్రాక్టర్లు, వారిని బలపరిచే వారి కార్యకలాపాలను 1958 ఆగస్టులో జరిగే మహాసభ పరిశీలిస్తుంది.

"హైద్రాబాదు వేసేటప్పుడు హాజరవడానికి రు. 1-3-0 అడ్మిషన్ ఫీజు వసూలు చేయడం అనేది ఉంది. ఇది చాల అవాంఛనీయం. దీనిని యిక ముందు వసూలు చేయగోరితే యివ్వమని తెలియ జేస్తున్నాం."

ఆదిలాబాదు కమ్యూనిస్టుపార్టీ సమావేశం

ఆదిలాబాద్, జులై 23

ఆదిలాబాద్ జోనల్ కమ్యూనిస్టు కమిటీ సమావేశం జులై 16, 17, 18 తేదీలలో నిర్మల్‌లో జరిగినప్పుడు కొత్త ఇరాకీ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ లెబనాన్‌లో అమెరికా సైనికజోక్యాన్ని నిరసిస్తూ ఒక తీర్మానం చేయబడింది.

జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వి. గంగారాం. ఎం-ఎల్-సి అమృతసర్ పార్టీ మహాసభ పైనివేదికను సమర్పించారు.

నిర్మల్‌లో జోనల్ పార్టీ కార్యాలయాన్ని నెలకొల్పడానికి కమిటి నిర్ణయించినది. కమిటి సభ్యులసంఖ్య 7 నుండి 11కు పెంచబడింది.

కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం సమావేశం

మచిలీపట్నం, జులై 23

కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యాలయమగు పట్టాభి భవనమందు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను యీ నెల 16వ తేదిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు సమక్షమున సమావేశము జరిగి యీదిగువతీర్మానము కావింపబడినది:

కార్యక్రమ నిర్వహణకు; ఎన్నికలు పూర్తిఅయి పనిచేస్తున్న మండలకమిటీలను వుంచి లేనిచోట్ల మాత్రమే మండల, తాలూకా, పట్టణ అడ్‌హాక్ కమిటీలను వేయుట ఉచితమని యీ కమిటీ భావిస్తున్నది. ఇందులను గూర్చిన క్లెరిఫికేషన్ పి.సి.సి. నుంచి తీసుకొనవలసినదిగా అధ్యక్షులను కోరుటయైనది.

త్రివేండ్రలో యీమారు జోనల్ కౌన్సిల్ సమావేశం

సమీకృత పోలీసు దళం ఏర్పాటును గూర్చి చర్చలు

హైద్రాబాద్, జులై 23

దక్షిణ జోనల్ కౌన్సిల్ సమావేశం యీ మారు త్రివేండ్రంలో జరుగగలదని తెలుస్తున్నది. సెప్టెంబరులో ఇది జరుగుతుంది.

దక్షిణ జోన్‌లోని రాష్ట్రాలన్నింటికి కలిపి ఒకే పోలీసు దళాన్ని నిర్మించే అంశం ప్రధానంగా యీ మారు చర్చకు రాగలదట గత జోనల్ సమావేశంలో కేరళప్రభుత్వం యీ ప్రతిపాదనపై ఆలోచించేందుకు వ్యవధిని కోరింది.

జోనల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడుగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కార్యదర్శిగా రాష్ట్రీ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం పి. పాయ్ పదవులు స్వీకరించారు. కౌన్సిల్ అధ్యక్షుడుగా కేంద్ర హోం మంత్రి శ్రీ పంత్ వ్యవహరిస్తారు.

ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులు ప్రతి యేడూ సభ్య రాష్ట్రాలమధ్య మారుతూ ఉంటాయి. జులై 10 వ తేదీవరకు యీ పదవులు మద్రాసు రాష్ట్రానికి చెందాయి. వచ్చేసారి ఇవి కేరళకు లభిస్తాయి.

11 వ సంయుక్త వారం
పంచోలీవారి ఘరిష్తా
తా॥ సోహరాబ్ మోడి- అశోక్ కుమార్ - మీనాకుమారి
మురాద్- అనితాగుహ (గెస్టుఆర్టిస్టు)
దిల్ షాద్ & మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
బుకింగ్ కౌంటు: మెసర్స్: స్వస్తిక్ సేల్సర్స్, 82 మొదటి మెయిన్‌రోడ్ గాంధినగర్, బెంగుళూరు 9

6 వ సంయుక్త వారము
నేడే చూడండి!!
ఉలిరుపో బాలి
రాజనందిని
N.T.రామారావు...అంజలి...రేలంగి గుమ్మడి
డైరెక్షన్.. వేదాంతంరాఘవయ్య సి.N.A.P.రిలీజ్.
దీపక్ రాజేశ్వర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రాజనందిని రికార్డులు మార్కెటులో లభించుచున్నవి.
మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.
(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

వానపల్లి తా॥ కొత్తపేట
(పశ్చిమ గోదావరి)

యొక్క జమీందారు శ్రీ సి. హెచ్. అచ్యుత రామయ్యగారిట్లు వ్రాయుచున్నారు. నేడు నాకు హైదరాబాద్ యొక్క ప్రఖ్యాత నేత్రవైద్యులను వారి షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంషాహిరోడ్ హైదరాబాద్ లో సందర్శించుట సంభవించినది. నేనుకూడ వారితో నా నేత్రపరీక్ష చేయించి నా కొరకు కంటజోడు చేయించి వాడుచున్నాను, వీరు నేత్రపరీక్షా నిపుణులే గాక మంచి నమ్మకమైన వ్యాపారస్తులు ఇది నాకు మంచి అనుభవము. ఆంధ్రప్రదేశ్ ముఖ్య పట్టణమునకు అనేకులు జిల్లాలనుండి వచ్చుచుందురు వచ్చువారికి చాల లాభకరము, డాక్టర్ గారు తెలుగునందు మాట్లాడుటకు కృషిచేయుచుండుట ముదావహము. అప్పుడే తన షోరూంనకువచ్చు ఆంధ్రులతో తెనుగున మాట్లాడు అనుభవము గడించినారు. వీరు చాల దూరదృష్టికలవారైనందున సమయము విలువను వెంటనే గ్రహింతురు. వీరివల్ల ఉర్దూ, ఇంగ్లీషు మాట్లాడజాలని ఆంధ్రసోదరులు కూడ వీరి సహాయత పొంది లాభపడుదురని ఆశిస్తున్నాను. డాక్టర్ గారికి భగవంతుడు పూర్ణారోగ్య మిచ్చి ప్రజాసేవ చేయగల శక్తినిచ్చు గాకయని కోరుచున్నాను.

సం॥
తేది 25-10-57.

ప్రకటన

ఇందుమూలముగా అందరకు తెలియజేయడమేమనగా హైద్రాబాదు మునిసిపలు నెం. 1-8-117, సర్వే నెం 26 చిక్కడపల్లిలో శ్రీ బెవ్వకళ్యాణి లోగడ బి. అంజమ్మ దగ్గరనుంచి ఖరీదుచేసి రిజిష్టరీ చేయించుకుని తన స్వాధీనములో నుంచుకున్నాడు. అట్టి భూమి తిరిగి బెవ్వకళ్యాణి అమ్మచూషణ శ్రీ (108) జగద్గురు సచ్చిదానంద అభినవ గంగాధర సుబ్రహ్మణ్య భారతస్వామివారు వారి శిష్యులు శ్రీ డా॥ బి. రామరాజుగారు వి. వి. శాస్త్రిగారు ఎడ్వాన్సు యిచ్చి కొనతలచుకున్నారు. భూమి పరిమితి చ॥ గ॥ 990 హద్దులు తూర్పున రాజవీధి లింగంపల్లి బాగు కోట గోడ, దక్షిణమున శ్రీ E. R. నరశిములుగారి యిల్లు కాంపౌండు పడమర ఉత్తరములందు శ్రీ C. వరదరాజులుగారి ఖాళీ స్థలం శ్రీవరదరాజులుగారితో సంప్రదించుకుని స్థలంలోఉండె కోసును సరిదిద్దుకుని చ॥ గ॥ 990 ఉభయపక్షములకు నష్టం లేకుండా వంకరలు సరిదిద్దుకున్న తరువాతను తూర్పు పడమరలు 84 అడుగుల చౌ॥ ఉత్తరదక్షిణములు 106 అడుగుల చౌ॥ అయివున్నది. ఇట్టి స్థలమును కొనుటకు గాని కోసును తీసి చతుర్భుజముగా సరిచేయుటకు గాని ఎవరికైనా అభ్యంతరము ఉన్నయడల ఒక వారం రోజులలోపుగా ఈ క్రింద సంతకము చేసినవారికి తెలియపరచవలెను. ఏవిధమైన అభ్యంతరములు వారం రోజులలో రానియడల శ్రీస్వామివారు వారి శిష్యులు పైనచెప్పబడిన స్థలమును పూర్తి సొమ్ము యిచ్చి వారి వారి పేరను రిజిష్టి చేయించుకొనెదరు. తరువాతను ఎవరి ఉజరులు చెల్లవు గనుక తెలియపరచడమైనది.

ఇట్లు
గంటి లక్ష్మీనారాయణ
1-8-137 చిక్కడపల్లి,
హైదరాబాదు.
తి 23-7-1958.

ఉభయ కార్పొరేషన్ల విలీనీకరణకు ఇప్పటికీ వ్యతిరేకమే

[మొదటిపేజి తరువాయి]

హైదరాబాద్, తదితర కార్పొరేషన్లతో పోల్చితే సికింద్రాబాద్ లో వివిధ వ్యాపారవర్గాల లైసెన్సుఫీజులు చాలా తక్కువగానున్నవి. గత సంవత్సరం మా ఉద్యోగ బృందం చాలా శ్రద్ధవహించివన్నున్నివసూలు చేసింది. థియేటర్ వన్ను గత సంవత్సరం 1,68,553 ఉండగా ఈ సంవత్సరం అది రు. 1,74,036 కు పెరిగింది. 1957-58 లో ఖర్చు 1953-57 లో కంటె పెరిగింది. 57-58 లోని ఖర్చులోని ముఖ్యాంశాలివి: ఉద్యోగబృందానికి రు. 5,39,490. ఆరోగ్యం,ఆసుపత్రులు మున్నగునవి రు. 5,38,751 (ఈఖర్చు గతసంవత్సరం రు.6.98,819) పబ్లిక్ వర్క్సులోరోడ్లకు రు.3,21,144, డ్రెయినేజికి రు. 1,58,161, భవనాలకు రు. 88,591, నీటిసరఫరా రు. 3,81,989, లైటింగ్ రు. 88,898.

రోడ్లనిర్మాణం

1956-57సంవత్సరంలో ఎక్కువగా డ్రెయినేజి పనులపై కేంద్రీకరించినట్లే 1957-58 లో రోడ్ల నిర్మాణం పట్ల కేంద్రీకరించాము. సుమారు 40 సందులలో రోడ్లువేయడం జరిగింది. ఇంకా 17 రోడ్లు నిర్మాణంలోఉన్నవి. రు. 40,000 ఖర్చుతో రాష్ట్రపతి రోడ్డును గట్టిపర్చడం జరుగుతున్నది.

ఆరోగ్య సౌకర్యాలు

కంజరుగూడలో మరో ఫ్లష్ పాయిఖానా నిర్మాణంతో మొత్తం నగరములో ఫ్లష్ పాయిఖానాల సంఖ్య 42 కు పెరిగింది. ఇటీవల అభివృద్ధికి వచ్చిన గరీబ్‌నగర్, తాతాచార్ కాలనీ, బేగంపేట మున్నగు ప్రాంతాలలో సౌకర్యాల్ని పెంపొందిస్తున్నాం. మా సరస రేటు డిస్పెన్సరీలు సక్రమంగా పనిచేస్తున్నవి. వీటిని యింకా విస్తరింపజేయాలనుకొంటున్నాము.

అదనపు డ్రెయినేజి

అన్ని ప్రాంతాలలోనూ భూగర్భ డ్రెయినేజి నెలకొల్పాలనే మావధకాన్ని చేపట్టినాము. కొన్నివార్డులలో ఆపనిని పూర్తిచేశాము. కుమ్మరిగూడ ఖండోజీ బజార్, పాతబోయిగూడ, హిమ్మత్‌నగర్‌లలో భూగర్భపైపులను నెలకొల్పడం పూర్తయింది. ఈ పనులకు రు. 1 లక్ష ఖర్చయింది. మరికొన్ని పనులు నిర్మాణంలో నున్నవి.

ఇంటియజమానుల సహకారలోపం

అయితే ఈ విషయమై యిండ్ల యజమానులు సహకరించక పోవడం విచారకరం. వారు తమ పాయిఖానాలను ఫ్లష్ పాయిఖానాలుగా మార్చుకొనే ఆశయంతో ప్రతియేడూ మేము భూగర్భడ్రైయినేజిని విస్తరింపజేస్తున్నాం. కాని చాలమంది ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవడం లేదు. కమీషనర్ వారిపై ఒత్తిడి తేగలరు. కాని వారికి నచ్చజెప్పాలనే అనుకొంటున్నాం. తమ యిండ్లకు ఫ్లష్ పాయిఖానాలను ఏర్పాటు చేయడంలో అయ్యేఖర్చును తేలికయిన వాయిదా పద్ధతులలో చెల్లించడానికి అవకాశమిచ్చే మా పథకం మీదలకు ఉద్దేశించబడింది. ఎంతో ప్రచారం జరిగినా దీనికి తగిన రిస్పాన్స్ రాలేదు.

ప్రజలనుండి యిట్టి సహకారలోపం వలన డ్రెయినేజి పథకాలకు అవరోధం కలుగుతున్నది. అధికజన సాంద్రతగల సికింద్రాబాద్ నగరంలో ఫ్లష్ పాయిఖానాలుప్రతియింటిలో లేకుంటే అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుంది.

అందువలన కార్పొరేషన్ కలిగించే సౌకర్యాలను వినియోగించుకొని యిప్పటికేఉన్న మామూలు పాయిఖానాల స్థానంలో ఫ్లష్ పాయిఖానాలను నెలకొల్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ పనికై ఈ సంవత్సరం మళ్ళీ రు. 1 లక్షను ఏర్పాటు చేశాం. మధ్యతరగతి వారికి గృహవసతి

తక్కువ ఆదాయం వచ్చేవారికి గృహవసతి పథకం క్రింద మారేడ్‌పల్లిలో 14 క్వార్టర్లును నిర్మించిఅద్దెకొనుగోలు విధానంపై మునిసిపల్ నిబంధికిచ్చాము. మారేడ్‌పల్లిలో పట్టణ అభివృద్ధిట్రస్టు ఏజన్సీ క్రింద 125 యిండ్లను నిర్మించాలనే మా పథకం చేపట్టబడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ పని పూర్తిచేయబడుతుందని ఆశిస్తున్నాం.

మురికివాడల నిర్మూలన

చాలకాలంగా మేము ఎదురుచూస్తున్న మురికివాడల నిర్మూలన పథకాలను భారత ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సంవత్సరం గయదీన్‌బాగ్, గొల్లకొమరయ్య, బోయిగూడలలో మురికివాడల నిర్మూలన పథకాల్ని చేపట్టగలము.

మార్కెటు సౌకర్యాలు

బేగంపేటలోని గరీబ్‌నగర్ కాలనీలో 8 షాపులు రు- 20,000 ఖర్చుతో నిర్మించబడినవి. త్వరలో మరో 8 షాపుల్ని నిర్మించడానికి పథకం ఉంది. రెజిమెంటల్ బజారులో రు- 18,000 ఖర్చుతో ఒక పశువుల శాలను నిర్మించాము. మోండాలో ఫ్లాట్‌ఫారాల నిర్మాణానికి రు-15,000 ఖర్చయింది. మోండానుండి మార్కెట్‌కు పండ్లవర్తకుల్ని మార్చాలనే ప్రతిపాదన ఉన్నది.

మంచి ఫుట్‌పాత్‌లను ఏర్పాటు, చేస్తే రోడ్డుప్రమాదాలు తగ్గగలవు గనుక పోలీసుశాఖ సలహాపై ఈ సౌకర్యాలు కల్పించబడుతాయి.

ముఖ్యమయిన ట్రాఫిక్ ఐలెండ్‌ల వద్ద తోటలువేసి బెంగుళూరు కార్పొరేషన్ మోడల్‌లో అలంకరించ సంకల్పించాము.

నీటిసరఫరా

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు సహకారంతో నీటి సరఫరా పథకాన్ని పునర్మించడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద గ్రాంటు యివ్వాలనే మా అభ్యర్థన మంజూరి అయింది. ఈ సంవత్సరం ఖర్చుచేయడానికి రు- 8 లక్షలు మంజూరి చేయబడింది. అంచనాలు రూపొందించబడినవి. పని త్వరలో ప్రారంభం కావచ్చు. రోజుకు 20నుండి 30 లక్షల గ్యాలన్ నీరు సికింద్రాబాదుకు అవసరం. శ్రీ జె. వి. నర్సింగరావు సహకారంతో మొన్నటి వేసవిలో నీటికొరత లేకుండా చేసుకొన్నాము.

బతకమ్మ కుంటకు రు- 37,000 ఖర్చుతో నీటి సరఫరా పథకాన్ని పూర్తిచేశాము.

సాంస్కృతిక కార్యకలాపాలు

కార్పొరేషన్ ఒకోదానికి రు-50 నుండి రు- 100 వరకూ మొత్తం 120 సంస్థలకు గ్రాంటు లిచ్చినది. అందు విద్యా,సాంస్కృతిక,ధర్మసంస్థలున్నవి.

హైద్రాబాదు జిల్లా కుచేందినసుమారు ఒక చదరపుమైలు ప్రదేశం కార్పొరేషన్‌లో కలపబడనున్నది. ఈ విషయమై ప్రభుత్వం, హైద్రాబాదుజిల్లా కలక్టరుతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవి.

నగరంలో ఒక సాంస్కృతిక మందిరాన్ని నిర్మించాలనే ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రతిపాదననుకూడ పరిశీలిస్తున్నాం.

కొత్త ఆఫీసుభవనం

ప్రభుత్వ హైస్కూలువద్దగల ఖాళీ స్థలంలో కార్యాలయ భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదనను స్థానిక స్వపరిపాలనా శాఖ కార్యదర్శి ఆమోదించారు. ఆ స్థలం మాకివ్వబడింది. యీ సంవత్సరం సెప్టెంబరులో ఈ పనిని ప్రారంభించి రెండేండ్లలో పూర్తిచేయగలమనిఆశిస్తున్నాము. అందు 750 మంది కూర్చుండడానికి సరిపడే హాలు నిర్మించబడుతుంది.

నగరంలో వైద్యకళాశాల

కె. ఇ. ఎం. ఆసుపత్రి చే గాంధీ వైద్యకళాశాల యీ నగరంలో నిర్వహించ బడటం సికింద్రాబాదు ప్రజలకు సంతోషకరంగా ఉంది.

ఆహార సమస్య

ఆహార సమస్య పరిష్కారానికి మేము చాల కృషిచేస్తున్నాము. కమీషనరుతోబాటు ఇద్దరు కార్పొరేషన్ సభ్యులు బెంగుళూరు వెళ్ళి అక్కడి సరసధర తిండిగింజల పాపులు పనిచేసే విధానాన్ని పరిశీలించి వచ్చారు. బెంగుళూరు కార్పొరేషన్ నడిపే సరసధర పాపుల ప్రాతినిధికపై సబ్సిడీరేట్లకు తిండిగింజల్ని విక్రయించడానికి తోడ్పడవలసిందిగా సరఫరా శాఖను కోరాము.

"కార్పొరేషన్ కార్యకలాపాలలో ఎంతగనో సహకరించిన స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ సంజీవయ్య, పట్టణాభివృద్ధి మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" పత్రికా విలేకరులతో సమావేశానంతరం విందు జరిగింది.

నాగార్జునసాగర్ మీదుగా అక్టోబర్ నుండి గుంటూరుకు బస్సులు

హైదరాబాద్, జులై 28

నాగార్జునసాగర్ మీదుగా హైదరాబాద్ నుండి గుంటూరుకు ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును నడపడానికి రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్ నిర్ణయించింది.

ఈ రూటు మొత్తం నిడివి 200 మైళ్లు ఉండగలదు.

అక్టోబరు నెలనుండి యీ హైదరాబాద్—నాగార్జునసాగర్—గుంటూరు రూటుమీద బస్సుసర్వీసు ప్రారంభమవుతుంది. ప్రస్తుతానికి మొదట్లో ఒక బస్సు రాను, ఒకబస్సుపోను నడుస్తాయి.

ఈ రూటు వల్ల రైలు దారి కన్న దూరం దాదాపు 50 మైళ్ళకు పైగా తగ్గుతుంది. (యు.పి.ఐ)

జులై 31న సి'బాదు మేయర్ ఎన్నిక

సికింద్రాబాద్, జులై 28

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జులై 31వ తేదీన సమావేశమై కొత్త మేయర్‌ను ఎన్నుకొంటుంది. ప్రస్తుత మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావు 1957 జులై 17వ తేదీన ఎన్నుకోబడినారు.

గరావు సహకారంతో మొన్నటి వేసవిలో నీటికొరత లేకుండా చేసుకొన్నాము.

బతకమ్మ కుంటకు రు- 37,000 ఖర్చుతో నీటి సరఫరా పథకాన్ని పూర్తిచేశాము.

సాంస్కృతిక కార్యకలాపాలు

కార్పొరేషన్ ఒకోదానికి రు-50 నుండి రు- 100 వరకూ మొత్తం 120 సంస్థలకు గ్రాంటు లిచ్చినది. అందు విద్యా,సాంస్కృతిక,ధర్మసంస్థలున్నవి.

హైద్రాబాదు జిల్లా కుచేందిన సుమారు ఒక చదరపుమైలు ప్రదేశం కార్పొరేషన్‌లో కలపబడనున్నది. ఈ విషయమై ప్రభుత్వం, హైద్రాబాదుజిల్లా కలక్టరుతో ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవి.

నగరంలో ఒక సాంస్కృతిక మందిరాన్ని నిర్మించాలనే ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రతిపాదననుకూడ పరిశీలిస్తున్నాం.

కొత్త ఆఫీసుభవనం

ప్రభుత్వ హైస్కూలువద్దగల ఖాళీ స్థలంలో కార్యాలయ భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదనను స్థానిక స్వపరిపాలనా శాఖ కార్యదర్శి ఆమోదించారు. ఆ స్థలం మాకివ్వబడింది. యీ సంవత్సరం సెప్టెంబరులో ఈ పనిని ప్రారంభించి రెండేండ్లలో పూర్తిచేయగలమనిఆశిస్తున్నాము. అందు 750 మంది కూర్చుండడానికి సరిపడే హాలు నిర్మించబడుతుంది.

నగరంలో వైద్యకళాశాల

కె. ఇ. ఎం. ఆసుపత్రి చే గాంధీ వైద్యకళాశాల యీ నగరంలో నిర్వహించ బడటం సికింద్రాబాదు ప్రజలకు సంతోషకరంగా ఉంది.

ఆహార సమస్య

ఆహార సమస్య పరిష్కారానికి మేము చాల కృషిచేస్తున్నాము. కమీషనరుతోబాటు ఇద్దరు కార్పొరేషన్ సభ్యులు బెంగుళూరు వెళ్ళి అక్కడి సరసధర తిండిగింజల పాపులు పనిచేసే విధానాన్ని పరిశీలించి వచ్చారు. బెంగుళూరు కార్పొరేషన్ నడిపే సరసధర పాపుల ప్రాతినిధికపై సబ్సిడీరేట్లకు తిండిగింజల్ని విక్రయించడానికి తోడ్పడవలసిందిగా సరఫరా శాఖను కోరాము.

"కార్పొరేషన్ కార్యకలాపాలలో ఎంతగనో సహకరించిన స్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ సంజీవయ్య, పట్టణాభివృద్ధి మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" పత్రికా విలేకరులతో సమావేశానంతరం విందు జరిగింది.

ఐక్యరాజ్యసమితి ద్వారానే మధ్యప్రాచ్య పరిష్కారం

కెనడా, స్వీడన్‌ల అభిప్రాయాలు

ఒట్టావా (కెనడా), జులై 29

కెనడా ప్రధానమంత్రి జాన్ డిఫెన్‌బేకర్ నిన్న కామన్స్ సభలో మాట్లాడుతూ భద్రతాసంఘం పరిధిలోనే అధినాయక సమావేశం జరిగితే అన్ని రాజ్యాలూ తమ అభిప్రాయాన్ని సూచిస్తాయని అభిప్రాయం వెల్లడించాడు. బ్రిటన్, అమెరికాలు వెల్లడించిన అభిప్రాయాల ప్రకారం ఇకపై నిర్ణయానికి వచ్చే బాధ్యత రష్యా ప్రధాని కృశ్చేవ్ మీద కలదని ఆతడు అన్నాడు.

కృశ్చేవ్ ప్రతిపాదనలోని సూచనలు సందేశాలన్నీ నిజాయితీతోకూడినవేనని మాత్రం ఆశించవచ్చు. కాని ఈ సందేశాలు ఐక్యరాజ్యసమితి పరిధి దాటి ఏపని చేయరాదని ప్రపంచాన్ని హెచ్చరించినట్లయిందని డిఫెన్‌బేకర్ అన్నాడు.

బ్రిటన్, అమెరికాలు యిప్పుడు చూపిన సంసిద్ధతను వినియోగించుకో గలిగితే కృశ్చేవ్ ఆశించిన ప్రపంచ శాంతి సాధ్యమేనని డిఫెన్‌బేకర్ చెప్పాడు.

స్వీడన్ అభిప్రాయం

స్టాక్‌హోం, జులై 28: ఐక్యరాజ్యసమితి మధ్యప్రాచ్యవిషయంలోసంప్రదింపులు సాగించాలని ప్రపంచశాంతి వ్యవహారాలతో పూర్తిగా సన్నిహిత సంబంధం కలవారంతా, బాధ్యతకలవారంతా సమాలోచనలు జరుపాలనీ స్వీడిష్ ప్రభుత్వం నిన్న రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాంచి, భారత ప్రభుత్వాలకు ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ప్రధాని డాగ్ హామర్ షెల్డుకు నోట్ పంపించింది.

లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా బ్రిటన్‌లు సేనలు దింపినట్లే యితర రాజ్యాలుకూడా ఇతర చోట్ల సేనల్ని దింపితే ప్రపంచ పరిస్థితి ఎందుకూపనికి రాకుండా పోగలదని కూడా స్వీడన్ హెచ్చరించింది. ఐక్యరాజ్య సమితి ద్వారా సంప్రతించి పరిష్కారానికి పథకం తయారుచేయవచ్చునని స్వీడన్ భావించింది.

అధినాయక సమావేశం జరిగితే దానిలో ఐక్యరాజ్యసమితి ద్వారా చర్యలు గైకొనేందుకు తగిన పరిస్థితిని కల్పించాలని కూడా యీ నోట్‌లో ఉంది.

సి'బాద్ కార్పొరేషన్ కాంగ్రెసు విభేదాలకు స్వస్తి

మున్సిపల్ కాంగ్రెసు పార్టీ సమావేశంలో నిర్ణయం

సికింద్రాబాద్, జులై 28

సికింద్రాబాద్ మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సమావేశం పార్టీ నాయకుడు శ్రీ ఎ. నారాయణస్వామి అధ్యక్షతలో నిన్న సాయింత్రం హైద్రాబాద్‌లోని గాంధీభవనంలో జరిగింది ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డికూడ హాజరైనారు.

ఇకనుండి పార్టీ సమావేశాన్ని ప్రశాంతంగా క్రమశిక్షణతో జరిపి కాంగ్రెసు సంస్థనుబలపర్చడానికి సికింద్రాబాద్ మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సభ్యులంతా ఏకగ్రీవంగా నిర్ణయించుకొన్నారు. సంస్థను పటిష్ఠం చేయడానికి అన్నివిధాల సహకరించగలమని వారు పి.పి.సి. అధ్యక్షునికి హామీ యిచ్చారు.

బ్రిటను, అమెరికాల ధోరణికి రష్యా అంగీకరించక పోవచ్చు

అధినాయక సమావేశాన్ని గూర్చి "ఇజ్వెస్తియా" ప్రకటన

మాస్కో, జులై 28

ఐక్యరాజ్యసమితి భద్రతా సమితి పరిధిలోనే మధ్యప్రాచ్య సమస్యకు పరిష్కార మార్గాన్ని అన్వేషించాలన్న బ్రిటన్, అమెరికాల ధోరణిని బహుశా రష్యా అంగీకరించకపోవచ్చునని ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా వ్రాసింది.

ఒక ప్రక్క నిజమైన అధినాయక సమావేశానికి వాతావరణం కల్పించబడుతుంటే అమెరికా దాన్ని చెడగొట్టేందుకు తీవ్రంగా పనిచేస్తున్నట్లు ఈ పత్రిక ఆరోపించింది. భద్రతాసంఘములో అమెరికాకు ఎలాగూ మెజార్టీ ఉన్నది గనుక భద్రతాసంఘం పరిధిలోనే అధినాయక చర్చలు జరగాలని అమెరికా కోరుతున్నట్లు ఇజ్వెస్తియా వ్యాఖ్యానించింది.

తీవ్రతరమైన అంతర్జాతీయ సమస్యల్ని చాంగ్‌కైషేకుతో చర్చించవచ్చునని నిజంగా అమెరికా భావిస్తున్నదా అని ఆ పత్రిక ప్రశ్నించింది. రష్యా ఎంత హెచ్చరించినా ప్రపంచ ప్రమాదానికి దారితీయగల సమస్యల పట్ల అమెరికా ఆట పాటల తత్వం వెల్లడించడంపట్ల ఈ పత్రిక ఆక్షేపణ తెలిపింది. (యు.పి ఐ)

వెనుజులాలో తిరుగుబాటుకు ప్రయత్నం

37 గురు సైనికాధికారుల అరెస్టు

కారకాస్, జులై 28

గతరాత్రి వెనుజులాలో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి సైనిక అధికారులు ప్రయత్నించగా 37 గురు సైనికాధికారుల్ని ప్రభుత్వం అరెస్టు చేసిందని గతరాత్రి వెనిజులాకు నూతన రక్షణమంత్రిని నియమింపబడ్డాడని నేడు ప్రకటింపబడింది.

వెనిజులా జుంటా అధ్యక్షుడు అడ్మిరల్ వూల్ఫ్‌గాంగ్ లారజబల్ గతరాత్రి రక్షణ మంత్రి జనరల్, కాస్టోలియాన్‌ను తొలగించి అతని స్థానే కల్నల్ పెడ్రోజోస్ క్విడోను నియమించాడు. లియాన్ తన పదవిని వదులుకోడానికి నిరాకరించి రక్షణమంత్రిత్వ శాఖ భవనంలోనే యిప్పటికీ దాగొని ఉన్నాడు.

తుణికోద్రేకంతో క్రమశిక్షణనుఉల్లంఘించినవారిని సానుభూతితో చూసి వారితో సమాలోచించాలని తాము భావిస్తున్నామనీ రక్తపాతానికి దారితీయడం పనికిరాదని ఆశిస్తున్నామనీ వెనిజులా జుంటా అధ్యక్షుడు తన భవనంముందు గుమిగూడిన 60 వేల మంది ప్రజలతో మాట్లాడుతూ ప్రకటించాడు.

తొలగింపబడిన రక్షణ మంత్రి లియాన్ ప్రభుత్వంలో కొన్ని మార్పుల్ని సూచిస్తూ జుంటా అధ్యక్షునికి లేఖవ్రాశాడట.

వెనిజులాలో ఎన్నికలు రానున్నవి. ఆ ఎన్నికల ముందేర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో కొన్నివర్గాల వారికి అన్యాయం కలిగేట్లుగా కొన్ని పక్షాలకు అధిక ప్రాముఖ్యం చూపబడినందున కొందరు మిలటరీ అధికారులు తిరుగుబాటుకుప్రయత్నించారని తెలుస్తున్నది.

విజయవాడలో ప్రదర్శనలు

విజయవాడ, జులై 28

లెబనాన్, జోర్డాన్‌లలో అమెరికా బ్రిటన్‌ల జోక్యాన్ని నిరసిస్తూ నిన్న సాయంత్రం ఇక్కడ 500మందివిద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. వీధులలో వారు సామ్రాజ్యవాద వ్యతిరేకనినాదాలిస్తూ ఊరేగారు.

తరువాత అన్సారీపార్కులో బహిరంగ సభ జరిగింది.

విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ పార్లమెంటరీ సలహా కమిటీ

న్యూఢిల్లీ, జూలై 28

విదేశాంగవ్యవహారాల మంత్రాంగ పార్లమెంటరీ సలహా కమిటీ అంతర్జాతీయ వ్యవహారాలలో ఇటీవలి పరిణామాల చర్చకు 31 వ తేదీన సమావేశమవుతున్నది. ఈ సమావేశానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహిస్తారు.

వనమహోత్సవం

కరీంనగరం, జులై 28

చొప్పదండి, ఆమకొండ గ్రామాలలో జులై 19వ తేదీన "వనమహోత్సవం" జరుపబడింది. కలక్టర్ శ్రీ సూర్యారావు అధ్యక్షత వహించారు. గంగాధర పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. నర్సింహారావు కలక్టర్‌ను ఆహ్వానించారు. పండ్ల మొక్కలు, యితర మొక్కలు నాటబడినవి.

వేరుసెనగ నూనె ఉత్పత్తిదారులపై పన్ను

హైదరాబాద్, జులై 28

రాష్ట్రంలోని వేరుసెనగ నూనె ఉత్పత్తిదారులు ఇకనుండి వేరుసెనగ పలుకులు లేక కాయలపై కొనుగోలు పన్నును చెల్లింపవలసి రాగలదు.

హైదరాబాదు ఆస్బెస్టాస్ కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం

మొన్న నవత్‌నగర్‌లో శ్రీ ఎస్. ఎం. రామస్వామి అధ్యక్షతలో జరిగింది. శ్రీ వి- అర్జునసింగ్ ఎన్నికల్ని నిర్వహించాలని నిర్ణయించబడింది.

ప్రకటన

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్స్
శాసనము 1955 లోని సెం. 510 సెక్షన్ క్రింద ప్రకటన

సికింద్రాబాద్ నగరములోని ఏ భాగమందు గాని ఏ వ్యక్తి గాని మునిసిపల్ కమీషనర్ యొక్క లిఖితపూర్వకమైనఅనుమతి, లేక అట్టి అనుమతి యొక్క ధృవీకరింపబడిన పరకలుగాని పొందక ఏ పందిని గాని పెంచుకొనకూడదని ఇందుమూలమున ప్రకటింపబడినది. పై నిబంధనను అతిక్రమించువ్యక్తులు ప్రాసిక్యూషన్ చేయబడుటకును, రు. 100 వరకు జరిమానా విధింపబడుటకును బాధ్యులగుదురు.

ఇంకా ఆ ప్రకటన ఇలా తెలుపుతున్నది. ఏ పంది గాని బైట తిరిగే పక్షమున అది చంపబడి కమీషనర్ నిర్దేశానుసారము తొలగించివేయబడును. అట్టి సందర్భమున నష్టపరిహారమునకు దరఖాస్తు చేసుకొనే అవకాశము ఉండదు.

పందులు తమ అధీనములో నుంచుకొనువారు ఈ ప్రకటన ప్రచురించబడిన రెండువారములలోపున దరఖాస్తుచేసుకొని కావలసిన అనుమతి పొందవలసినది.

సం, ఎమ్. ధర్మరాజమాతుర్ కమీషనర్

మునిసిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్—దక్కన్
వారి ఆఫీసు:

దివాన్‌దేవిడి వద్ద 27-7-1958
ఆదివారం ఉ॥ 9-0 గం॥ గొప్ప వేలం
జరుపబడును.

పెద్దమొత్తపు రంగూన్ టేక్‌వుడ్ దూలములు రాట్టర్లు తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు ఇనుపదూలములు, గర్డర్లు మరియు అనేక ఇతర నిర్మాణాత్మకమైన సామాను మరియు ఫర్నిచర్, స్కూలరీలు, డ్యూరీలు, కార్పెట్లు ఎలక్ట్రిక్ పంఖాలు, సైకిళ్ళు, మిలిటరీ మోటారు ఇంజనుల యొక్క ఉపయోగించబడిన ఫర్నిచర్ మోటారు పార్టులు, మరియు పనికివచ్చు ఇతర సామగ్రి.

జులై 26 శనివారం తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్
దివాన్‌దేవిడి, హైదరాబాద్-(ద)
ఫోన్: 5111.

రేపు సా॥ 3-0 గం॥ నుండి విడుదల.
కుటుంబములకు ఉత్తమభక్తిరస గాథ.
* ద్వారకాధీశ్ *
(హిందీ)
తా॥ నిరూపరాయ్, సాహుమోదక్, సుందర్.
కృష్ణా- హైదరాబాద్.
(Trupix)

నేడు 6-0 గం॥ కు గొప్ప ప్రారంభము
అంధురాలైన సోదరికొరకు తన సర్వస్వము త్యాగము చేసిన యువతి ఉజ్వల గాథ.
* మల్లిక * (అరవము)
(నాట్యసుందరి)
తా॥ జెమినీగణేశన్, పద్మిని, తంగవేలు, బాలయ్య.
దర్శకత్వం: రాజప్ప.
చిత్రా - సికింద్రాబాద్.
సవయుగ విడుదల.
(Trupix)

రేపే బ్రహ్మాండమైన విడుదల.
ఉన్నతాశయములను అత్యద్భుతముగా చిత్రించిన
సాంఘిక కథావస్తువును చూచుటకు సిద్ధముగా నుండండి!
రూప్‌కళాపిక్చర్స్ సమర్పించు
* పర్వరిష్ *
తా॥ మాలాసిన్హా, రాజ్‌కపూర్, నజీర్ హుసేన్, లలితాపావర్, కృష్ణకాంత్, మహమద్, షీలావాజ్, రాధాకృష్ణ.
సంగీతం: దత్తారామ్. దర్శకత్వం: ఎస్. బెనర్జి. నిర్మాత: మహిపతిరాయ్ షా.
ఒకేసారి విడుదల.
ప్యాలెస్- హైద్రాబాద్ & అజంతా- సికింద్రాబాద్
శుక్ర,శని,ఆది, సోమవారాల్లో 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
మంగళ బుధ, గురు వారాల్లో ప్యాలెస్‌లో 3 ఆటలు: సా॥ 3-30, 6-30, 9-30 గం॥
శుక్ర, శని, ఆది సోమ వారాల్లో 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix) (మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల)

Edited Pintedr anPublishedby N. NarothamReddy M A. for the Golkonda Publications dLtd at the GolkondaPatrikaPress Hyderabad (A.P)